ప్రజాశక్తి

మంగళవారం 15 నవంబర్ 2022 8 పేజీలు





గుంటూరు పల్నాడు

నేడు జెడ్‌పి భేటి



ఐదు శాఖలపైనే ప్రధాన ఎజెండా

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం మంగళవారం గుంటూరులో జరగనుంది. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే సమావేశానికి జెడ్‌పి చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షత వహించనున్నారు. ప్రధానంగా వ్యవసాయం, విద్య, వైద్య ఆరోగ్యశాఖ, గృహనిర్మాణం, జలవనరుల శాఖలపై సమావేశంలో చర్చించనున్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత నర్సరావుపేట, బాపట్లలోనూ సమావేశాలు ఏర్పాటు చేయాలని మంత్రి అంబటి రాంబాబు గత సమావేశంలో ప్రతిపాదించగా పంచాయతీరాజ్ చట్ట ప్రకారం అలా నిర్వహించడం సాధ్యం కాదని జిల్లా పరిషత్ కార్యాలయంలోనే నిర్వహించాలని నిబంధన మేరకు గుంటూరులోనే నిర్వహిస్తున్నట్టు అధికారులు తెలిపారు.

వ్యవసాయ పరంగా ఉమ్మడి జిల్లాలో అనేక సమస్యలు రైతుల్ని చుట్టుముడుతున్నాయి. ధాన్యం కొనుగోలులో ఆంక్షలు రైతులకు శరాఘాతంగా మారాయి. ప్రధానంగా తేమశాతం అధికంగా ఉందంటూ కొనుగోలుకు తిరస్కరించడంతో రైతులు అయినకాడికి అమ్ముకోవాల్సిన పరిస్థితిని కల్పిస్తున్నారు. ధాన్యంలో తేమ శాతం నిరోధించేందుకు వీలుగా డ్రై మిషన్లు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు. 17 శాతం కంటే తేమశాతం ఎక్కువ ఉంటే కనీస మద్దతు ధర వచ్చే పరిస్థితి లేదు. వచ్చే వారం నుంచి డెల్టాలో వరి నాట్లు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వం ఎంత భరోసా ఇస్తున్నా కనీస మద్దతు ధర ఎంత వరకు వస్తుందనేది ప్రశ్నార్థకమే.

నకిలీ విత్తనాల బెడద పల్నాడు జిల్లాలోని పెదకూరపాడు నియోజకవర్గంలో ఈ ఏడాది ఎక్కువగా ప్రభావం చూపింది. క్రోసూరు మండలంలో వరి, అచ్చంపేట మండలంలో పత్తి సాగు చేసిన రైతులు నకిలీ విత్తనాల్ల నష్టపోయారు. ఈ అంశంపై అధికారులు ఇంత వరకు సరైన రీతిలో స్పందించలేదు. అధిక వర్షాల వల్ల పత్తి, మిర్చికి నష్టం జరిగింది. పత్తి దిగుబడి కూడా తగ్గుతోంది. పత్తిపై గులాబి పురుగు ప్రభావం, వరిపై సుడిదోమ వల్ల కూడా రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ అంశాలపై సమావేశంలో సభ్యులు ప్రముఖంగా ప్రస్తావించే అవకాశం ఉంది. కౌలు రైతులకు సాగుధ్రువ పత్రాలు, రుణాల పంపిణీలో ఎదురైన ఇబ్బందులపైనా చర్చించనున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో దాదాపు 1.80 వేల ఎకరాల్లో పైర్లేమీ వేయకుండా భూములు ఖాళీగా ఉన్నాయి. మిర్చి పై తామర తెగులు ప్రభావంతో రైతులు ఈ ఏడాది కూడా ఇబ్బందులు వస్తాయోమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది మిర్చి వల్ల నష్టపోయిన వారికి పూర్తిస్థాయిలో బీమా అందలేదు. తామర తెగులు వల్ల నష్టపోయిన వారిలో కొందరికే పరిహారం దక్కింది. ప్రత్తిపాడు మండలంలో ఒక్క రైతుకు కూడా సాయం అందలేదు. ఆస్పత్రులకు పూర్తిస్థాయిలో వైద్యులను, సిబ్బందిని నియమించినా సేవలు మెరుగుపడటం లేదు. పిహెచ్‌సిల్లో వైద్యులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండటం లేదని విమర్శలు వస్తున్నాయి. పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు, అర్బన్ హెల్త్ సెంటర్లపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ పెరగాల్సి ఉంది.

జగనన్న కాలనీల్లో ఇళ్ల పురోగతి ఆశించిన స్థాయిలో వేగం పుంజుకోలేదు. ఇప్పటికీ పలు కాలనీల్లో మౌలిక సదుపాయాలు పూర్తి కాలేదు. తెనాలి, గుంటూరు తదితర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో తీవ్ర జాప్యం జరుగుతోంది. జిల్లాలో టిడ్కో ఇళ్ల అప్పగింత ఇంకా పూర్తి కాలేదు. ఈ ప్రక్రియ మూడేళ్లుగా తీవ్ర జాప్యమవుతోంది. గుంటూరు ఛానల్, వరికపూడిశెల తదితర పెండింగ్ పథకాలపైనా చర్చించే అవకాశం ఉంది. జిల్లా పరిషత్‌లో పలు అంశాలపై తీర్మానాలు ఆమోదించేందుకు ఈనెల 5వ తేదీన స్టాండింగ్ కమిటీ సమావేశాల్లోనే ఆయా అంశాలపై తీర్మానం చేశారు. ప్రధానంగా అతిథి గృహాలు, పొలాలు, షాపింగ్ కాంప్లెక్సుల లీజలు ఖరారుపై సర్వసభ్య సమావేశంలో తీర్మానాలను ప్రతిపాదించనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. లీజుల పెంపు, పాత వారికి కొనసాగింపుపై చర్చించనున్నారు.

గర్భిణి శ్రావణి మృతి

- అనుమానాస్పద స్థితిలో తీవ్ర అస్వస్థతతో ఇటీవల ఆస్పత్రిలో చేరిక
- కడుపులో గడ్డి మందు ఉందని నిర్ధారించిన వైద్యులు

ప్రజాశక్తి - నరసరావుపేట



మృతురాలు శ్రావణి (ఫైల్)

అనుమానాస్పద స్థితిలో అస్వస్థతో ఆస్పత్రి పాలైన గర్భిణి శ్రావణి (23) సోమవారం మృత్యువాత పడింది. రొంపిచర్ల మండలం సుబ్బయ్యపాలేనికి చెందిన గాడిపర్తి వేణుకు బాపట్ల జిల్లా బల్లికురవ మండలం కొప్పెరప్పాడుకు చెందిన శ్రావణితో 2020లో వివాహమైంది. శ్రావణికి 2021లో మొదటి కాన్పులో పాప పుట్టింది. రెండోసారి గర్భం దాల్చాక నరసరావుపేటలో క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంటున్నారు. ఐదు నెలలకు నిండాక కూడా ఓ సారి పరీక్షలు చేయించుకుని వచ్చారు. అనంతరం ఇటీవల శ్రావణి ఒక్కసారిగా అస్వస్థతకు గురవడంతో ఆస్పత్రికి తరలించారు. పరీక్షలు చేసిన వైద్యులు ఆమె కడుపులో గడ్డి మందు ఉన్నట్లు నిర్ధారించారు. పేగులు పూర్తిగా దెబ్బతిన్నాయని వెంటిలేటర్‌పై వైద్యం చేసినా పరిస్థితి మరింతగా మారుతుండడంతో ఈనెల 9వ తేదీ రాత్రి విజయవాడకు తరలించారు. అప్పటి నుండి చికిత్స పొందుతున్న శ్రావణి సోమవారం ఉదయం మృతి చెందింది. పోస్టుమార్టం సందర్భంలో కడుపులోని మృత శిశువును బయటకు తీశారు. శ్రావణి మృతితో ఆస్పత్రి వద్ద ఆమె తల్లిదండ్రుల రోధనలు మిన్నంటాయి. 16 నెలల శ్రావతి పెద్ద కుమార్తె తల్లి

▶ 2లో

మూడేళ్లుగా 'భ్రమర' విద్యుత్ చౌర్యం



తనిఖీలు చేస్తున్న అధికారులు

సహకరించినందుకు విద్యుత్ శాఖ వినుకొండ రూరల్ ఎఇ సస్పెండ్

ప్రజాశక్తి - వినుకొండ

ఓ టౌన్‌షిప్ యాజమాన్యం విద్యుత్ చౌర్యానికి పాల్పడుతుండగా అందుకు సహకరించిన విద్యుత్ ఎఇపై సస్పెన్షన్ వేటు పడింది. వినుకొండ రూరల్ ఎఇ ఆనందరావును సస్పెండ్ చేస్తూ సిఎమ్‌డి జె.పద్మజనార్ధన్‌రెడ్డి ఉత్తర్వులిచ్చారు. మండలంలోని చీకటిగలపాలెం సమీపంలోని కర్నూలు-గుంటూరు జాతీయ రహదారికి ఆనుకొని భ్రమరా టౌన్‌షిప్ యాజమాన్యం మూడేళ్లుగా

▶ 2లో



జాతీయ నాయకులు వేషధారణలతో చిన్నారులు, వేదికపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్ తదితరులు

బాల్యాన్ని సంతోషంగా గడపాలి

బాలల దినోత్సవంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్ధసారధి

ప్రజాశక్తి-గుంటూరు

బాల్యం ఆటలు, చదువు, వినోదంతో సంతోషంగా గడపాలని, పిల్లలు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బీజీ పార్ధసారధి అన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో బాలల దినోత్సవ వేడుకలు, అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల్లో వైవీఎస్‌బీజీ పార్ధసారధి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ రత్నకుమార్, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ పాల్గొన్నారు. సభలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్ధసారధి మాట్లాడుతూ పిల్లలు సెల్‌ఫోన్‌కు బానిస కాకుండా తల్లితండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్న వయస్సులోనే వివాహాలు చేసుకోకూడదని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ గురువులు, తల్లిదండ్రులు నిర్దేశించిన మార్గదర్శకంలో పిల్లలు క్రమశిక్షణతో కష్టపడి చదివితే జీవితాంతం ఆనందంగా ఉంటారన్నారు. తల్లిదండ్రులు

▶ 2లో



మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ వేదికపై ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి తదితరులు

పుస్తక పఠనమే ఇంతవాణ్ణి చేసింది..

గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభంలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

విద్యార్థులు ఇష్టంగా చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఉద్బోధించారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని సర్దార్ కాసు వెంగళరెడ్డి మెమోరియల్ గ్రంథాలయం ఆవరణలో జిల్లా గ్రంథాలయ సంస్థ గుంటూరు, శాఖ గ్రంథాలయం నరసరావుపేట ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కలెక్టర్ సోమవారం ప్రారంభించి మాట్లాడారు. తొలుత విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే చదువుకున్నానని, చిన్నప్పటి నుండే విరివిగా చదివేవాడినని, అదే తనను ఇంతవాణ్ణి చేసిందని చెప్పారు. ఇష్టమైన రంగంలో పుస్తకాలను కనీసం నెలకు ఒకటైనా చదవాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక గ్రంథాలయాన్ని రూ.21 లక్షలతో అభివృద్ధి చేస్తామని, పుస్తకాల కొనుగోలు కోసం

▶ 2లో



జాతీయ స్థాయిలో చిత్రలేఖనంలో వినుకొండ విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి - వినుకొండ

విశాఖపట్నం చోడవరం చిత్రకళా పరిషత్ ఈనెల 6వ తేదీన జాతీయ స్థాయిలో నిర్వహించిన చిత్రకళా పోటీల్లో వినుకొండ విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ప్రముఖ చిత్రకారుడు వజ్రగిరి జస్టిస్ వద్ద శిక్షణ పొందుతున్న వీరికి పతకాలు రావడంపై పట్టణానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు.

క్లీన్ అండ్ గ్రీన్

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - తాడేపల్లి



పోలీస్టేషన్ వెనుక బజారులో మురుగుకాలువపై పెరిగిన పిచ్చిచెట్లు, రోడ్డుపై కాలువల్లో పడేసిన సిల్టు వార్తకథనంపై తాడేపల్లి శానిటేషన్ విభాగం అధికారులు స్పందించారు. ఆదివారం ఉదయాన్నే మొత్తం ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. అంటురోగాలు ప్రబలకుండా ఫినాయిల్, ఎంబిఆయిల్ స్ప్రే చేశారు. అధికారుల స్పందనకు స్థానికులు హర్షం వ్యక్తంచేశారు.

బాల్యాన్ని సంతోషంగా గడపాలి

(మొదటి పేజీ తరువాయి)

పిల్లలను ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. అనంతరం యోగాలో పతకాలు సాధించిన విశ్వనాథరెడ్డిని, మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన లక్ష్మిని సన్మానించారు. వివిధ క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బాలల దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల, జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారుల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరక్టర్ మనోరంజని, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ప్రమీలరాణి తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనమే ఇంతవాణ్ణి చేసింది..

(మొదటి పేజీ తరువాయి)

రూ.50 వేలు అందించామని చెప్పారు. మహనీయుల చరిత్ర చదవడం ద్వారా సామాజిక విద్య వంటబడు తుందని, ఇది ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమానికి రత్నాకరం రాము అధ్యక్షత వహించగా పుస్తక పఠనం ప్రాధాన్యాన్ని వెంకటకృష్ణ, ఆర్‌కె మూర్తి, రామిరెడ్డి స్వామి మాస్టర్, ఈదర గోపీచంద్ వివరించారు. మాజీ కౌన్సిలర్ పద్మలత, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. తొలుత గ్రంథాలయ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు రూపాంతరం చెందిన విధానాన్ని ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా తిలకించారు. జాతి రత్నాలు పోస్టర్‌ను విడుదల చేశారు.

గర్భిణి శ్రావణి మృతి

(మొదటి పేజీ తరువాయి)

ప్రేమకు పసి వయస్సుల్లోనే దూరమైంది.

ఇదిలా ఉండగా శ్రావణిని తొలుత ఆస్పత్రిలో చేర్చిన సందర్భంగా ఆమె కడుపులో గడ్డి మందు ఉందని తెలిసి ఎందుకు తిన్నావని ప్రశ్నించగా తాను తినలేదని శ్రావణి చెప్పింది. భర్త, అత్తమామలు కూడా బాగా చూసుకుంటున్నారని తెలిపింది. అనంతరం పరిణామాల నేపథ్యంలో శ్రావణి అత్తింగి వారిపై ఆమె తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేశారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయించి ఈసారి కూడా ఆడపిల్ల అని తెలియడంతో గడ్డి మందు పెట్టి ఉంటారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాజాగా శ్రావణి మృతితో రొంపిచర్ల పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా దర్యాప్తు కొనసాగుతుందని ఎస్ఐ సిహెచ్ సురేష్‌బాబు తెలిపారు.

ఇళ్లనిర్మాణంపై విమర్శలు తగవు : మద్దాలి గిరి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇళ్ల నిర్మాణాలపై విమర్శలు తగవని, చంద్రబాబు ఇచ్చిన సూచనల మేరకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ ఆరోపించారు. సోమవారం సాయంత్రం బృందావన్ గార్డెన్స్‌లోని తన కార్యాలయంలో మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలకు 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇస్తే ఒర్వలేని చంద్రబాబు నాయుడు పవన్ కల్యాణ్‌కు తప్పుడు సమాచారం ఇచ్చి ఇళ్ల తనిఖీల పేరుతో రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. సమావేశంలో 35వ డివిజన్ ఇంచార్జ్ టి.ఎల్.వి. వీరాంజనేయులు, అన్నదాన సత్రం చైర్మన్ పోకల వసంత్, షేక్ ఖాదర్ బాబు షేక్ ఉమర్ పాల్గొన్నారు.

గాయపడ్డ కార్మికులకు సిఐటియు పరామర్శ

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధానిలోని విట్ యూనివర్సిటీలో విధులు ముగించుకొని ఇంటికి వెళ్తూ ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విట్ కార్మికులనును సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం రవి, ఎం భాగ్యరాజులు స్థానిక గ్రామంలోని వారి నివాసంలో పరామర్శించారు. గాయపడిన కార్మికులను తుళ్లూరు నుండి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి నిన్న రాత్రి తీసుకువెళ్లగా,వారిని అర్ధరాత్రి తిరిగి ఇంటికి పంపించి వేసారని నాయకులు చెప్పారు. విట్ యజమాన్యం ఇప్పటివరకు గాయపడిన కార్మికుల వైపు కనీసం తొంగి కూడా చూడలేదని, ఏజెన్సీ మాత్రం ఈరోజు మధ్యాహ్నం ఈఎస్ఐ కార్డులు ఇంటికి తీసుకువచ్చి ఇచ్చి ఈఎస్ఐకి వెళ్ళండి అని చెప్పి చేతులు దులుపుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఏజెన్సీ మేనేజర్ విజయ్‌తో సిఐటియు నాయకులు చర్చలు జరిపారు. కార్మికులకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు, ఆర్థికంగా కూడా కార్మికుల కుటుంబాలను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని వారు మేనేజర్‌ను కోరారు. ప్రమాదంలో గాయపడిన మేకల దుర్గ, మేకల నందిని, పాబత్తుల సునీత, మేరిగ సౌజన్య, కంతేటి చంద్రకళను సిఐటియు నాయకులు పరామర్శించి సిఐటియు వారికి అండగా ఉంటుందని తెలిపారు



కార్మికురాలితో మాట్లాడుతున్న ఎం రవి, ఎం భాగ్యరాజు

మూడేళ్లుగా 'భ్రమర' విద్యుత్ చౌర్యం

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్‌ను చౌర్యం చేసి వినియోగిస్తోంది. గుండ్లకమ్మ నీటిని భ్రమరా వెంచర్‌కు తరలించడానికి ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేశారు. ఇందుకుగాను విద్యుత్ మీటర్‌ను ఏర్పాటు చేయాల్సి ఉన్నా అదేమీ పెట్టకుండా వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేసే లైను ద్వారా భ్రమరా వెంచర్ మోటర్‌కు కనెక్షన్ ఇచ్చారు. విద్యుత్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నాలుగు రోజుల కిందట వినుకొండ ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన సందర్భంలో భ్రమర వెంచర్ యాజమాన్యం విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్లు గుర్తించారు. దీనిపై విచారణ చేపట్టగా రూరల్ ఎఇ ఆనందరావు మూడేళ్లుగా భ్రమరా నిర్వాహకులతో కుమ్మక్కై అవినీతికి పాల్పడినట్లు తేలింది. ఇదిలా ఉండగా భూ వివాదంలో రియల్ ఎస్టేట్ ఒప్పందాలు కుదరక అధికార పార్టీ చెందిన ఒక మండల స్థాయి నాయకుడు భ్రమరా వెంచర్ వ్యవహారాన్ని వెల్లడించినట్లు తెలిసింది. అధికార పార్టీ అండదండలతో అనేక శాఖల అధికారులపై భ్రమరా వెంచర్ యాజమాన్యం ఒత్తిడి తెచ్చి, ముడుపులిచ్చి గుండ్లకమ్మ నీటిని తరలించారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ వెంచర్‌లో భాగంగా ఎన్ఎస్‌పి పంట కాల్వల ఆక్రమించారనే ఆరోపణలూ ఉన్నాయి.

గాయకుడు ఆదినారాయణరావుకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్



స్థానిక బోస్ రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ నటించిన భూకైలాస్ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. ఉత్సవాల్లో వివిధ రంగాల్లో కళాకారులను సత్కరిస్తున్న నేపథ్యంలో ప్రముఖ గాయకుడు కుందవరపు ఆదినారాయణరావును టిడిపి నాయకులు షేక్ జిలాని, షేక్ ఆహ్మద్, దానబోయిన నక్రువేన, ఎం.సీతాపతి, షేక్ గయాజుద్దీన్, పఠాన్ అయూబ్‌ఖాన్, షేక్ గౌసానిలు సత్కరించారు. కార్యక్రమంలోఎం.పోతురాజు, ఎం.రాఘవరావు పాల్గొన్నారు.

సజ్జల రామకష్ణారెడ్డిని కలిసిన ఏఎన్‌యు వికాస నాయకులు

ప్రజాశక్తి -ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికలలో ఈనెల 11న విజయం సాధించిన వికాస నాయకులు సోమవారం సీఎం క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా సజ్జలకు పూల బొకే అందజేశారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని కూడా యూనియన్ నాయకులు కలిశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు టి.అనిల్ కుమార్, కావూరి శ్రీనివాసరావు సభ్యులు పాల్గొన్నారు.అదేవిధంగా విసి పి రాజశేఖర్ ను, ఇతర అధికారులను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆస్తులను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

ప్రజాశక్తి-కొల్లిపర

రిజిస్ట్రేషన్ కాని దస్తావేజులు, ఆస్తి పంపకాలకు చట్టబద్ధత ఉండదని, ఆస్తులను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సబ్ రిజిస్టర్ బి కిషోర్ కుమార్ అన్నారు ఏపి రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ ఆధ్వర్యంలో కొల్లిపర సబ్ రిజిస్టార్ కార్యాలయం వద్ద సోమవారం ఆస్తుల రిజిస్ట్రేషన్ కార్యక్రమంపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్య శ్రీనివాస్, రెహమాన్ దాసు, గ్రామస్తులు పాల్గొన్నారు

ఉచితంగా షుగర్ వ్యాధి పరీక్షలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రపంచ మదుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని షుగర్, థైరాయిడ్ వైద్య నిపుణులు డాక్టర్ కొంగర శ్రీకాంత్ ఆధ్వర్యంలో కొనాక్ డయాగ్నస్టిక్స్ బృందం స్థానిక రజకచెరువు కూడలిలోని పార్కులో సోమవారం ఉచితంగా షుగర్ వ్యాది పరీక్షలు నిర్వహించారు. సిఓ చలపతి పర్యవేక్షణలో జరిగిన క్యాంపులో పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు రక్తపరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ షుగర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. తెనాలి బ్రాంచ్ ఇన్‌చార్జి ఆర్.ఇలియానాయక్, ఎ.సుందరకాంత్, జి.శ్రీనివాసరావు, షమీన, షేక్ ఫర్జానా పాల్గొన్నారు.

పేదలకు 1121 ఎల్ఎంటి ధాన్యం

ప్రజాశక్తి - తాడేపల్లి

కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకంలో రాష్ట్రానికి 1121 ఎల్ఎంటి ధాన్యాన్ని కేటాయించిందని ఎఫ్‌సిఐ మేనేజర్ రగల్ కిరణ్ తెలిపారు. సోమవారం స్థానిక ఎఫ్‌సిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో ఒక మనిషికి నెలకు 5కేజీల చొప్పున ఆహారధాన్యాలను ఉచితంగా అందజేస్తారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.3.91 లక్షలకోట్లు ఖర్చు చేసిందని వివరించారు. ఎఫ్‌సిఐ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ జోషి మాట్లాడుతూ పోషకాహారలోపం వలన వచ్చే వ్యాధులను అధిగమించడానికి ప్రభుత్వం ఫోర్టిఫైడ్ బియ్యాన్ని పిఎం పోషణ, ఐసిడిఎస్, ఇతర సంక్షేమ పథకాలకు పంపిణీ చేయడానికి అనుమతి లభించిందని చెప్పారు. డిజిఎంలు ఆసిష్ తక్, జయప్రసాద్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు ద్వారా మొట్టమొదటగా 2021-22 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డివిజినల్ మేనేజర్ దుశ్యంత్, ఎజిఎం మనోజ్‌కుమార్, మాలిక్, ఆలిండియా ఎఫ్‌సిఐ సెంట్రల్ కమిటీ మెంబర్ దానబోయిన సుందరరావు యాదవ్, ఎఫ్‌సిఐ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జనరల్ మేనేజర్ రగల్ కిరణ్

విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

విద్యార్థులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఇన్నోవేషన్ డైరెక్టర్ ఎం కే కౌశిక్ అన్నారు. సోమవారం కేఎల్ యూనివర్సిటీలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ముందుగా డాక్టర్ సుబ్రమణ్యం జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. కౌశిక్ మాట్లాడుతూ దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే ఐటీ పరిశ్రమ అబివృద్ధి సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కెఎల్ స్టార్టప్ సిఇఓ గోవిల్, ప్రిన్సిపల్ సుబ్రమణ్యం, కే భాగ్యం, డాక్టర్ కిరణ్ బాబు, డిప్యూటీ హెచ్ ఓ డి సి ఎస్ ఏ ఎం సాయి కిరణ్, బాబు హరికృష్ణ, ప్రొఫెసర్ శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



చిరు వ్యాపారికి చెక్క బల్ల అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

తన జీవనోపాధి కోసం కూరగాయలు అమ్మేందుకు చెక్కబల్ల బండి కావాలని కొలనుకొండకు చెందిన గరినేపూడి సునీత టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌కు అర్జీ రూపంలో విన్నవించుకోగా, స్పందించిన లోకేష్ సోమవారం టిడిపి మండల నాయకులు ద్వారా ఆమెకుబండిని అందజేశారు.కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అమర సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, గుంటూరు పార్లమెంట్ తెలుగు యువత నాయకులు జంగాల వెంకటేష్, టిడిపి గ్రామ అధ్యక్షులు కంచర్ల రంగారావు, మాజీ ఎంపిటిసి గనికే అనిత తదితరులున్నారు.

చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి -మంగళగిరి రూరల్

నవజీవన్ బాల భవన్ ఆద్వర్యంలోమండలంలోని ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో డ్రగ్ ఫ్రీ సూపర్ హీరో అనే అంశంపై చిత్రలేఖనం పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ బి రమేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా ఉమ్మడి గుంటూర, కృష్ణాజిల్లాలో 50 ప్రభుత్వ పాఠశాలలు , కళాశాలలలో నవంబర్ 14 నుండి 20 వరకు వివిధ రకాల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాల హక్కులను తెలిపేందుకే ఈలాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు..ఈ కార్యక్రమములో ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభావతి, సచివాలయ వెల్ఫేర్, విద్య ఆఫీసర్ షైక్ మహ్మద్ ముస్తఫా విద్యార్థులు పాల్గొన్నారు.

సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి -దుగ్గిరాల

మండలంలోని తుమ్మపూడిలో రూ.16 లక్షల నిధులతో సిసి రోడ్డుకు సోమవారం ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణానికి నిధులు సమకూర్చిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మేకతోటి అరుణ, యార్డు చైర్మన్ షేక్ బాజీ సర్పంచ్ షేక్ అజీజున్ టి.వెంకటేశ్వరరావు,షేక్ సుభాని, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు

మహిళా పోలీసులకు ఏకరూప దుస్తులు

ప్రజాశక్తి -మేడికొండూరు.

మండలంలోని అన్ని గ్రామాల సచివాలయాల గ్రామ మహిళా పోలీసులకు ఏకరూప దుస్తులను సోమవారం మేడికొండూరు పోలీస్ స్టేషన్లో సీఐ అల్తాఫ్ హుస్సేన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రతి మహిళ పోలీసులు తమ విధులు పట్ల బాధ్యతగా ఉండాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ సిబ్బంది, మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల మహిళా పోలీసులు పాల్గొన్నారు.

మద్యాన్ని బహిరంగంగా తాగుతున్న వారిపై కేసు

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

స్థానిక హోసన్నా మందిర్ సమీపంలో బహిరంగంగా మద్యం తాగుతున్న నలుగురు వ్యక్తులపై సోమవారం కేసు నమోదు చేశారు. రహదారిపై వెళ్తున్న వ్యక్తులను ఇబ్బందికి గురిచేస్తున్న వీరిపై కేసు నమోదు చేసినట్లు పెదనందిపాడు ఏఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.



షాదిఖానా నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని వినతి

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

మున్సిపల్ కమిషనర్ కబ్జాలో ఉన్న పొన్నూరు ఏపీజే అబ్దుల్ కలాం షాదిఖానా ,ఉర్దూ ఘర్‌ను వెంటనే విడుదల చేయించాలని కోరుతూ ముస్లిం మైనారిటీ సంఘాలు తహశీల్దారు శ్రీకాంత్ కేదారినాథ్‌కు ఫిర్యాదు చేశాయి. ఈ మేరకు సోమవారం స్పందనలో వినతిపత్రం సమర్పించాయి. మున్సిపల్ కమిషనర్ కబ్జా నుండి దీనిని విడుదల చేయించి, షాదిఖానా నిర్వహణ బాధ్యతలను ముస్లిం మైనార్టీ సంఘాలకు అప్పగించాల్సిందిగా విజ్ఞప్తి చేశాయి. వినతిపత్రం సమర్పించిన వారిలో ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ పొన్నూరు, టిడిపి, వైసిపి, జనసేన, కాంగ్రెస్, ఆంధ్ర ముస్లిం లీగ్, ముస్లిం నాయకులు, పట్టణంలోని అన్ని ముస్లిం సంఘాలు ఉన్నాయి.



మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	:	29,501
మిర్చి ఎగుమతి	:	25,628
మిర్చి నిల్వ	:	12,249

మిర్చి ధరలు

రూపాయలలో

334	10,000 - 28,000
నెం.5	24,000 - 24,000
273	22,000 - 25,000
341	15,000 - 27,000
4884	24,000 - 24,000
నాన్ ఎసి	
తేజ	13,500 - 23,700
బడిగె	14,200 - 28,000
దేవనూరు డీలక్స్	11,000 - 28,000
తాలుకాయలు	5,000 - 14,000
ఎసి	
334	19,000 - 25,000
నెం.5	26,500 - 26,500
341	17,000 - 27,000
4884	20,000 - 23,000
సూపర్ 10	26,000 - 26,000
తేజ	10,000 - 24,500
బడిగె	19,200 - 27,500
దేవనూరు డీలక్స్	18,000 - 28,000
తాలుకాయలు	5,000- 12,000

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT : BAPATLA
I.A. NO. 237/2021 IN OS NO. 28 OF 2021

Betwen :
Shaik Nizamuddin ... Petitioner / Plaintiff
Versus
1) Pamidi Jaya Lakshmi,
2) Pamidi Harika
... Respondents / Defendants

To,
D2) Pamidi Harika, D/o Nagaraju, House No. 2-74/A, Pamidi vari Palem, Pedanandipadu Mandal, Guntur District.

ఈ నెంబరు పిటీషనులో పిటీషనరు అయిన షేక్ నిజాముద్దీన్ రెస్పాండెంట్స్‌పై ఆర్డర్ 38 రూల్5, సిపిసి క్రింద రెస్పాండెంట్స్ ఆస్తిని జప్తు చేయమని కోరుతూ పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు పిటీషనులో 2వ రెస్పాండెంట్ అయిన పమిడి హారిక, తండ్రి నాగరాజు అనువారికి 1A నోటీసు జారీ చేయు నిమిత్తం ది. 24-11-2022నకు వాయిదా వేసియున్నారు. మీరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ కోర్టుకు హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మిమ్ములను ఎక్స్‌పార్టీ చేసి పరోక్షముగా తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 24-11-2022

ఇట్లు
నల్లమోతు సుబ్బారావు,
పిటీషనర్ తరపు న్యాయవాది,
బాపట్ల.
సెల్ : **9866331763**

జనరల్ నోటీసు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టు :: గుంటూరు
S.O.P. No.111/2022

బిట్వీన్ :
ఉత్తమ మిఠలాల్ హుండియా @ ఉత్తమ్ హుండియా .... పిటీషనర్
మరియు
1. అశోక్ హుండియా 2. సుశీల జైన్
3. సుమిత్ర జైన్ 4. హర్ష హుండియా
5. రక్షిత్ హుండియా 6. యాక్సిస్ బ్యాంక్ బ్రాంచి మేనేజర్, విజయవాడ, కృష్ణాజిల్లా
.... రెస్పాండెంట్లు

పై నెంబరు ఎస్.ఓ.పి.లో పిటిషనర్ గారి తండ్రి గారైన మిఠలాల్ హుండియా మరియు తల్లిగారైన బిదానిదేవి వారు చనిపోయినారు. వారి జీవిత కాలములో యాక్సెస్‌బ్యాంకు నందు లోను తీసుకొని యుండినారు. లోన్ సమయములో వారికి సంబంధించిన ఆస్తి ఒరిజినల్ పత్రాలను బ్యాంకు వారి వద్ద జమచేసియుంటిరి. అవి తీసుకొనుటకై 6వ రెస్పాండెంట్ వారి దగ్గర నుండి పొందుటకై వారసత్వపు సర్టిఫికెట్ కొరకు పై నెంబరు ఎస్.ఓ.పి.ను పిటీషనర్ దాఖలు చేయగా, సదరు పిటిషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకొనవలసినదిగా శ్రీ కోర్టువారు "జనరల్ నోటీసు"కు ఆర్డర్ చేస్తూ ది. 01-12-2022కు వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ పై కోర్టుకు హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.

జి.జ్ఞానేశ్వర్,
కె.నందకిషోర్,
పిటీషనరు తరపు అడ్వకేట్లు,
గుంటూరు.
సెల్ : **98495 00317**

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT : BAPATLA
OS NO. 28 OF 2021

Betwen :
Shaik Nizamuddin ... Plaintiff
Versus
1) Pamidi Jaya Lakshmi,
2) Pamidi Harika
... Defendants

To,
D2) Pamidi Harika, D/o Nagaraju, House No. 2-74/A, Pamidi vari Palem, Pedanandipadu Mandal, Guntur District.

ఈ నెంబరు దావాలో వాది అయిన షేక్ నిజాముద్దీన్ ప్రతివాదులపై దావా పరిహారం కోరుతూ దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 2వ రెస్పాండెంట్ అయిన పమిడి హారిక, తండ్రి నాగరాజు అనువారికి దావా సమనులు జారీ చేయు నిమిత్తం ది. 24-11-2022నకు వాయిదా వేసి యున్నారు. మీరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ కోర్టుకు హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మిమ్ములను ఎక్స్‌పార్టీ చేసి పరోక్షముగా తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 24-11-2022

ఇట్లు
నల్లమోతు సుబ్బారావు,
పిటీషనర్ తరపు న్యాయవాది, బాపట్ల.
సెల్ : **9866331763**

ఆటో బోల్తా.. ఆరుగురికి గాయాలు

ప్రజాశక్తి - రెంటచింతల

రోడ్డు ప్రమాదంలో పలువురు గాయాలపాలైన ఘటన మండల కేంద్రమైన రెంటచింతలలోని ఏడుమంగళం వాగు సమీపంలో సోమవారం తెల్లవారుజామున జరిగింది. రెంటచింతల నుండి ఆటోలో ఏడుగురు మాచర్లకు బయలు దేరారు. ఆటోలో బయలుదేరిన కొన్ని నిమిషాలకే పంది అడ్డు రావడంతో డ్రైవర్ షడన్ బ్రేక్ వేశాడు. దీంతో, ఆటో బోల్తాపడి ఆరుగురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. మహిళా ప్రయాణికురాలు కుంచపు శకుంతలపై ఆటో పడడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రురాలిని తొలుత మాచర్ల ఆస్పత్రికి తరలించారు.

ప్రాథమిక వైద్యం అనంతరం గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజి హెచ్)కు తరలించారు. ఈ మేరకు ఎస్ఐ సమీర్ బాషా కేసు నమోదు చేశారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు : గుంటూరు.
EA 70/2022 in EP 134/2020 in OS 922/2014

బిట్వీన్ :
గోరంట్ల నారాయణమ్మ .... డిహెచ్ఆర్
అండ్
డి.బాబా సాహెబ్ .... జె.డిఆర్

నోటీసు

పై నెంబరు పిటీషన్‌లో EA 70/2022లో మీకు పేపరు ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం ది. 30-11-2022 వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేటుగారి ద్వారా గానీ మీకు గల ఆక్షేపణలు తెలుపగలరు.
వాయిదా : 30-11-2022

పి.బాబురావు,
అడ్వకేట్ పిటషనర్,
గుంటూరు.

పబ్లికేషను
మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు జిల్లాజడ్జి గారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 265/2015

పట్టంశెట్టి వెంకటేశ్వరరావు వగైరాలు ...వాదులు
అండ్
కొండా సాంబ్రాజ్యం వగైరాలు ... ప్రతివాదులు
టు,
D27 : ఆలా లీలా అనసూయ, W/o లేటు వెంకటరత్నం
D28 : ఆలా క్రాంతి S/o లేటు వెంకటరత్నం
D29 : ఆలా సాయి S/o లేటు వెంకటరత్నం
సా॥ D.No.25-13-11, 8వ లైను, శ్రీనివాసరావు పేట, గుంటూరుసిటీ, గుంటూరు. JCJC

ఈ నెంబరు దావాలో వాదులు మీ వగైరాలపై షెడ్యూలు దాఖలా ఆస్తులను పార్టీషన్ చేయించమని కోరుచూ ఈ దావా దాఖలు చేయగా సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం ది. 13-12-2022వ తేదీకి వాయిదా వేసినారు. గాన మీరు పై తెలిపిన తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
వాయిదాతేది : 13-12-2022

ఇట్లు
పడాల విజయ్‌కిరణ్,
వంగా శ్రీనివాసరెడ్డి,
వాదుల తరపు న్యాయవాదులు,
గుంటూరు.
సెల్ : **9848996102, 9849262558**

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL.DIST.JUDGE::GUNTUR
M.V.O.P.No: 76 / 2013

Between:
Pattan Nagul Meera @Nagul ... Petitioner
And
A.P.S.R.T.C. Rep.by its M.D,Hyderabad, & Others ...Respondents
To,
R-2:K.Naga Satish, S/o.Bala Krishna, R/o. Door No: 7-138/A, Ward No:7, Pillutla Road, Piduguralla, Guntur(Dist).
(Regd.Owner Of Bus bearing No: AP 07 Y 3826)

పై నెంబరు O.P.ని పిటీషనరు తనకు యాక్సిడెంట్‌లో తగిలిన గాయములకు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో 2వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 28-11-2022 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీదరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 28-11-2022

కె. శివ ప్రసాద్,
పిటీషనర్ తరపు అడ్వకేట్, గుంటూరు.
సెల్: **9848119447**

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ చౌటుప్పల్ గారి సమక్షం
Old OS. NO. 240 OF 2018
New OS No. 385 of 2021

BETWEEN :
Arijala Anji Reddy and another,
...వాదిలు
మరియు
కే. వెంకట్ సుబ్బా రావు మరియు ఇతరులు
.... ప్రతివాదిలు

ప్రతివాది No.1:- కే. వెంకట్ సుబ్బా రావు తండ్రి వెంకటేశ్వర్లు , వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి: బిజినెస్, గ్రామం: C/o వై. కృష్ణవేణి, ఇంటి నెంబరు 12-7-7, కొత్తపేట, గుంటూరు జిల్లా,

వాది అయిన Arijala Anji Reddy and another, పై కోర్ట్ వారి ఎదుట perpetual injunction దావా వేసియున్నారు. ప్రతివాది నెంబర్. 1 గారికి కోర్ట్ నుండి యేని పరియేములు నోటీసు పంపిన తీసుకోనక కాలయాపన చెయచున్నారని ప్రతివాది నెంబర్. 1 హాజరు కొరకు తేది: 21.11.2022 రోజున ఉదయం 10:30 ని.. లకు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు కానీ యెడల కేసు పరోక్షంగా తీర్పు ఇవ్వబడును. ఇందుమూలముగా తెలియచేయడమైనది.

కోర్ట్ వారి అనుమతితో

చౌటుప్పల్
తేది: 10.11.2022.

(పి. యాదగిరి స్వామి)
అలియాస్ అశోక్ కుమార్
అడ్వకేట్: రామన్నపేట్
యదాద్రి భువనగిరి జిల్లా
సెల్ నెంబర్: 9866427194

IN THE COURT OF THE MACT CUM CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD, TELANGANA
O.P.NO 825 OF 2020

Between:
G. Nagaraja & Others
....Petitioners
AND
APSRTC & Others
....Respondents

To,
1. Srinivasa Rao Ch S/o Gopaiah Age: 52, Occ: RTC Bus Driver R/o Patur (V), Narasaraopet (M), Guntur AP-522601
....R3

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M. V Act.

Please take notice that the above O.P. stands posted to 14-12-2022 for your appearance, you are required to appear before Hon'ble Court at 10: 30 am on the above date either in person or through and advocate, failing which the matter will be decided exparte

// BY ORDER OF THE COURT//
C. SATHISH KUMAR REDDY
ADVOCATE
Plot No : 36/1# 3-125/36
Shanthinagar Colony, Uppal,
Hyderabad-39

ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి

పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం భట్లూరు గ్రామానికి చెందిన బల్లా బవ్య చౌదరి తండ్రి బల్లా రాజా వెంకట ఆషా కిరణ్ బాబు కు సంబంధించిన 10వ తరగతి ఒరిజినల్ మార్కుల సర్టిఫికెట్ పోయినది. భట్లూరు నుండి సత్తెనపల్లి జిరాక్స్ తీయించుకునేందు ఆటోలో వస్తుండగా మార్గమధ్యంలో పోయానని. దొరికిన వారు ఈక్రింది చిరునామాకు తెలియపరచగలరు.స్వయంగా తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
బల్లా బవ్య చౌదరి
తండ్రి బల్లా రాజా వెంకట ఆషా కిరణ్ బాబు
భట్లూరు, సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా
సెల్ : **9676416869**

Notice
IN THE COURT OF THE HON'BLE III ADDL.DIST. JUDGE:: GUNTUR
A.S No: 93 / 2019

Between:
Vetra Radha Krishna Reddy .... Appellant
And
Majeti Rajani and Others ... Respondents
To.
R-1: Majeti Rajani, D/o.Chandra Sekhar, R/o.Door No:4-8-2/A, Power Pet of Gunturu vari Street, Eluru West,West Godavari Dt.
R-4: N.N.Swamy, S/o.Not Clearly Known, R/o.House No: 4-15-/5/A/2, Opp.Rama Building, Amaravathi Road, Guntur.

పై నెంబరు అప్పీలులో R-1 & R-4 అయిన మీకు పై కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 15-12-2022 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 15-12-2022

కోటంరాజు శేష చంద్ర మౌళీశ్వర రావు,
అప్పీలెంట్ తరపు అడ్వకేట్,
లాలుపురం రోడ్, గుంటూరు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ చౌటుప్పల్ గారి సమకం లో
I.A. NO. 565 OF 2018
IN
Old OS. NO. 240 OF 2018
New OS No. 385 of 2021

BETWEEN :
Arijala Anji Reddy and another,
....పిటిషనర్లు /వాదిలు
మరియు
కే. వెంకట్ సుబ్బా రావు మరియు ఇతరులు
.... ప్రతివాదులు/ప్రతివాదులు

ప్రతివాది No.1:- కే. వెంకట్ సుబ్బా రావు తండ్రి వెంకటేశ్వర్లు, వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి: బిజినెస్, గ్రామం: C/o వై. కృష్ణవేణి, ఇంటి నెంబరు 12-7-7, కొత్తపేట, గుంటూరు జిల్లా,

వాది అయిన Arijala Anji Reddy and another , పై కోర్ట్ వారి ఎదుట perpetual injunction దావా వేసియున్నారు. ప్రతివాది నెంబర్. 1 గారికి కోర్ట్ నుండి యేని పరియేములు నోటీసు పంపిన తీసుకోనక కాలయాపన చెయచున్నారని ప్రతివాది నెంబర్. 1 హాజరు కొరుకు తేది: 21.11.2022 రోజున ఉదయం 10:30 ని.. లకు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు కానీ యెడల కేసు పరోక్షంగా తీర్పు ఇవ్వబడును. ఇందుమూలముగా తెలియచేయడమైనది.

కోర్ట్ వారి అనుమతితో

చౌటుప్పల్
తేది: 10.11,2022.

(పి. యాదగిరి స్వామి)
అలియాస్ అశోక్ కుమార్
అడ్వకేట్: రామన్నపేట్
యదాద్రి భువనగిరి జిల్లా
సెల్ నెంబర్: 9866427194



ఎస్‌ఎఫ్‌ఐ దాచేపల్లి నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - దాచేపల్లి

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) మండల అధ్యక్ష కార్యదర్శులుగా విక్రమ్, రామ సైదులు ఎన్నికయ్యారు. ఈ మేరకు స్థానిక రసూల్ భవన్‌లో సోమవారం సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు కె.సాయికుమార్ మాట్లాడుతూ దాచేపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని, లైబ్రరీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం దాదాపుగా పూర్తికావస్తున్నా విద్యార్థులకు పూర్తిస్థాయిలో పుస్తకాలను ప్రభుత్వం అందించలేదని, వెంటనే సరఫరా చేయాలని కోరారు. ఈనెల 30వ తేదీన మాచర్లలో నిర్వహించే ఎస్‌ఎఫ్‌ఐ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు నరేంద్రకుమార్, కార్తీక్, నాగరాజు పాల్గొన్నారు



అంకారావుకు పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మ్యాథమెటిక్స్ విభాగంలో పరిశోధన చేసిన మెరుగు అంకారావుకు పిహెచ్‌డిని ప్రదానం చేసినట్లు రీసెర్చ్ సెల్ కో-ఆర్డి నేటర్ డాక్టర్ పి.కిరణ్మయి తెలిపారు. పల్నాడు జిల్లా నరసరా వుపేట మండలంలోని రావిపాడుకు చెందిన అంకారావు పోస్ట్ గ్ర్యాడ్యుయేషన్ (పీజీ)ని వర్సిటీలోనే పూర్తి చేశారు. అనంతరం 'ఐడియల్ థీయరీ ఆఫ్ థెర్నరీ గామా-సమ్ ఆర్డర్డ్ సెమీ రింగ్స్' అంశంపై పరిశోధన చేశారు. రీసెర్చ్ డైరెక్టర్‌గా డాక్టర్ వి.అమరేంద్రబాబు వ్యవహరించారు. అంకారావును కుటుంబీకులతోపాటు పలువురు అభినందించారు.

రూ.5 లక్షల సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి - రాజుపాలెం

మండలంలోని బలిజేపల్లిలో గుడారి సీతమ్మకు రూ.5 లక్షల సిఎం సహాయనిధి చెక్కును రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సోమవారం అందించారు. సీతమ్మ భర్త గూడారి సుబ్బయ్య గతేడాది మృతి చెందగా తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబానికి ఈ సాయం అందించినట్లు మంత్రి పేర్కొన్నారు. సుబ్బయ్య గతంలో వైసిపి అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, పార్టీ కోసం కష్టపడిన వారికి అండగా ఉంటామని మంత్రి రాంబాబు చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ శివారెడ్డి, సర్పంచ్ జి.జ్యోతి, ఎంపిటిసి సిహెచ్ వీరలక్ష్మి, వైసిపి నాయకులు బాసులింగారెడ్డి, ఎం.సుబ్బారెడ్డి, టి.చంద్రమౌళి, గురవయ్య, వేణుగోపాల్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి : ఎంపిపి

ప్రజాశక్తి - మాచర్ల

వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఎంపిపి బూడిద మంగమ్మ ఆదేశించారు. ఎంపిపి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో తొలుత జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి ఎం.స్వామి, ఎంపిడిఒ సురేష్ విజయ్‌కుమార్, వైస్ ఎంపిపి పి.సూజాతకోటిరెడ్డి, వైసిపి నాయకులు బి.శ్రీనివాసరావు, ఎంఇఒ వి.నాగయ్య, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



క్లాప్ డ్రైవర్ల మెరుపు సమ్మె

రెండు నెలలుగా జీతాలివ్వలేదని ఆవేదన - ఎమ్మెల్యే హామీతో విరమణ

ప్రజాశక్తి - నరసరావుపేట



క్లాప్ వాహనాల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న డ్రైవర్లు

ఇచ్చేది అరకొరా వేతనాలు పిఎఫ్, ఇహెచ్‌ఎస్ కోతలు పోను చేతికి వచ్చేది నెలకు రూ.8270.. అవికూడా రెండు నెలలుగా ఇవ్వకపో వడంతో వారిలో ఆగ్రహం పెల్లుబు కింది.. ఇలాగైతే ఇల్లు ఎలా గడవాలనే ఆవేదనతో పట్టణంలోని 24 మంది క్లాప్ (క్లీన్ ఆంధ్రప్రదేశ్) వాహన డ్రైవర్లు సోమవారం మెరుపు సమ్మెకు దిగారు. గుంటూరు రోడ్డు లోని వాటర్ ట్యాంక్ వద్ద వాహనా లను తీయకుండా అక్కడే నిలిపేసి నిరసన తెలిపారు. వీరికి సిఐటియు మండల కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డ్రైవర్లు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నామని, వేతనాలు ఇవ్వాలని ఈనెల 1న మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఈ నెల 3న రెడ్డీస్ ఎంటర్ప్రైజెస్‌కు చెందిన జనరల్ మేనేజర్ రామ్‌కు మార్ వచ్చి ఈనెల 10వ తేదీలోగా వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చా రని, 14వ తేదీ వచ్చినా ఇంకా జీతాలి వ్వలేదని మండిపడ్డారు. ఏజెన్సీకి మున్సిపాలిటీ నుండి రూ.64 లక్షలు బకాయిలు రావాల్సి ఉండడంతో అవి రాకుండా తామివ్వలేమంటున్నారని చెప్పారు. సమ్మె విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కార్మికులను మున్సిపల్ కార్యాలయానికి పిలిపించి చర్చించా రు. ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడి నాలుగు రోజుల్లో జీతాలిప్పిస్తామనే హామీతో సమ్మె విరమించారు.



నివాళులర్పిస్తున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు, జీవీ ఆంజనేయులు తదితరులు

కాంతారావుకు అంతిమ వీడ్కోలు

ప్రజాశక్తి - నరసరావుపేట : చివరి నిమిషం వరకూ కమ్యూనిస్టుగా ఉంటూ జనం కోసం పరితపించిన సీనియర్ న్యాయవాది సిహెచ్‌ఎల్ కాంతారావు జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని పలువురు కొనియాడారు. కాంతారావు అంత్యక్రియలు సోమవారం నిర్వహించగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరావు, టిడిపి జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు హాజరై నివాళు లర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సంతాపం తెలిపారు.నివాళులర్పించిన వారిలో సిపిఐ పల్నాడు, గుంటూరు జిల్లా కార్యదర్శులు మారుతివరప్రసాదరావు, జె.అజయ్‌కుమార్, పట్టణ కార్యదర్శి వి.వెంకట్, నాయకులు కె.రాంబాబు, సిహెచ్.సత్యనారాయణ రాజు, యు.రంగయ్య టిడిపి నాయకులు వి.వెంకట నరసయ్య, ఎన్.సౌరయ్య, కె.అబ్బయ్య, కె.రమేష్ ఉన్నారు.

'శ్రీవిద్య'లో వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-సత్తెనపల్లి



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ విద్య

పట్టణంలోని నూతనంగా ప్రారంభమైన శ్రీవిద్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, రోటరీ క్లబ్ అధ్వర్యంలో ప్రపంచ డయాబెటిక్ దినోత్సవం సందర్భంగా సోమవారం ఉచిత మెగా వైద్యశిబిరం హాస్పిటల్‌లో నిర్వహించారు. 200 మందికి పైగా బీపీ, షుగర్, పాదాల పుండ్లు తదితర పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్. సింగరాజు విద్య మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవన శైలిలో మార్పుల వల్ల సమాజంలో షుగర్ వ్యాధులు వయస్సుతో సంబంధం లేకుండా పెరుగుతున్నాయని చెప్పారు. షుగర్ వ్యాధి ఉన్నవారు క్రమం తప్పకుండా వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని, భవిష్యత్తులో వచ్చే గుండె మెదడు నరాలు మరియు కిడ్నీ సంబంధిత వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. బీపీ, షుగర్, థైరాయిడ్, ఇతర విష జ్వరాలు, సీజనల్ వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

30 ఏళ్లు దాటితే వైద్య పరీక్షలు అవసరం

ప్రజాశక్తి-సత్తెనపల్లి



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ మణిశవర్మ

ముప్పై ఏళ్లు దాటిన వారంతా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని మదర్ థెరిస్సా హాస్పటల్ వైద్యులు డాక్టర్ శివకృష్ణ సూచించారు. ప్రపంచ డయాబెటిక్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మదర్ థెరిస్సా ఆస్పత్రిలో డాక్టర్ నాగోతు ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. సత్తెనపల్లి పట్టణం, పరిసర గ్రామాలకు చెందిన వారికి షుగర్, బిపి, థైరాయిడ్ హార్మోన్ వ్యాధులకు సంబంధించిన ఒపరీక్షలు చేశారు. బాలల దినోత్సవం సందర్భంగా 14 ఏళ్లలోపు పిల్లలకు డాక్టర్ మణిశవర్మ వైద్య పరీక్షలు చేశారు.

సమృద్ధిగా పాముకాటు మందులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి : పాము కాటుకు వాడే యాంటీ స్నేక్‌వైల్ (ఎఎస్‌వి) మందులు స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో సమృద్ధిగా ఉన్నాయని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ సోమవారం తెలిపారు. ప్రైవేటు ఆస్పత్రులకెళ్లకుండా ప్రభుత్వ ఆస్పత్రికి రావాలని సూపరింటెండెంట్ వెంకట్రావును సూచించారు.

సాయం చేస్తాం.. సారాను వదలండి..



చెక్కులు అందిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నాటు సారా తయారీకి స్వస్తి పలికేలా చైతన్యం కల్పించడంతోపాటు వారికి నూతన ఉపాధి అవకాశాలకూ చర్యలు చేపడుతున్నట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. గతంలో 'నవోదయం' కార్యక్రమం ద్వారా ఉపాధి కోసం ధరఖాస్తు చేసుకున్న వారికి డిఆర్‌డిఎ, బ్యాంకులు, స్త్రీ శక్తి నిధి ద్వారా సూక్ష్మ తరహా రుణ సౌకర్యం కల్పించినట్లు గుర్తు చేశారు. తాజాగా సుమారు రూ.20 లక్షలతో సూక్ష్మ తరహా వ్యాపారాలను మహిళల కోసం ఏర్పాటు చేయగా వీటిని కలెక్టరేట్ ఆవరణలో సోమవారం కలెక్టర్ పరిశీలించారు. గతంలో నాటుసారా తయారు చేసిన 110 మందిని గుర్తించామని, వీరికి 4 ఆటోలు, సోడా బండి తదితర చిరు వ్యాపారాల ద్వారా ఉపాధి కల్పిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా వీటిని లబ్ధిదార్లకు అందించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, డిఆర్‌డిఎ పీడీ బాలునాయక్, జిల్లా ఎక్సైజ్ శాఖ అడిషనల్ ఎస్పీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నవోదయానికి 851 మంది హాజరు

విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో ప్రోత్సహించి అవకాశం కల్పించేందుకు చేపట్టిన నవోదయం కార్యక్రమాన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించగా 851 మంది హాజరయ్యారు. వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమానికి మంచి ఆదరణ లభిస్తోందని నవోదయం జిల్లా అధికారి సంజీవరావు తెలిపారు.

మానిటరింగ్ కమిటీ కోసం వినతి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జిల్లా మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసి దాడులు, వివక్షలను రూపుమాపే ందుకు కృషి చేయాలని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ జిల్లా కన్వీనర్ ఎం.చిన్నప్ప, మహిళా కన్వీనర్ ఎం.వెంకటరమణ, ఏపీ ఎంఆర్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎ.మోహన్, జిల్లా అధ్యక్షులు కె.సుబ్బు కోరారు. ఈ మేరకు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. అట్రాసిటీ చట్టం-1989 పిఓఎ ప్రకారం జిల్లా కమిటీ ఏర్పాటు చేసి ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షించాలని, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, సంఘాల, సంస్థల ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులను భాగస్వామ్యం చేయాలని కోరారు.



రాములకు నివాళులర్పిస్తున్న ప్రముఖులు

గోశాల మాజీ అధ్యక్షులు రాములు మృతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి



ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు, సత్తెనపల్లి గోశాల మాజీ అధ్యక్షులు ఆత్మకూరి రాములు(70) ఆదివారం రాత్రి చెందారు. ఆయనకు భార్య లక్ష్మీనరసమ్మ, కుమారులు విజయ్ కుమార్, హరిబాబు ఉన్నారు. కుమారులిద్దరూ విదేశాల్లో స్థిరపడి రాములు సేవ కార్యక్రమాలకు తోడ్పడుతున్నారు. రాములు భౌతికకాయాన్ని సందర్శనార్థం స్థానిక పాత సూర్యటాకీస్ దగ్గర ఉన్న వాసవి టవర్స్ గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉంచారు. అంత్యక్రియలు మంగళవారం ఉదయం నిర్వహిస్తామని కుటుంబీకులు తెలిపారు. రాములు భౌతికకాయాన్ని ఆర్యవైశ్య సేవ సమితి అధ్యక్షులు వి.శరత్‌బాబు, కమిటీ సభ్యులు సందర్శించి నివాళులర్పించారు.

ప్రజాశక్తి

గుంటూరు

5

మంగళవారం 15 నవంబర్ 2022

సమస్యలపై సంఘటిత పోరాటాలకు కౌలు రైతులు సిద్ధం కావాలి

మహాసభలో కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు హరిబాబు

80 శాతం సాగు చేస్తోంది కౌలురైతులే : ఎమ్మెల్సీ కెఎస్

పలు తీర్మానాలు ఆమోదం - జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-తెనాలి : సమస్యలపై గళం విప్పకుంటే ప్రభుత్వం స్పందించదని, కౌలు రైతుల సమస్యలపై సంఘటిత పోరాటానికి సిద్ధం కావాలని ఏపి కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాగంటి హరిబాబు అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో సోమవారం కౌలు రైతు సంఘం జిల్లా మూడవ మహాసభ నాయకులు తోడేటి సురేష్, మన్నవ నాగమల్లేశ్వరావు, దాసరి విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. తొలుత సంఘం జండాను సీనియర్ నాయకులు కె.నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 38లక్షల మంది కౌలురైతులున్నారని, వారిపై దాదాపు కోటి కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. ఈనేపథ్యంలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. 2019 వరకూ గ్రామసభల ద్వారా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చేవారన్నారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వంలో భూ యజమాని అంగీకారం లేకుండా కార్డుల జారీ కుదరదని ప్రభుత్వం చెబుతోందన్నారు. దీనికి భూ యజమానులు అంగీకరించే పరిస్థితి లేదని, ఫలితంగా వాస్తవంగా సాగులో ఉన్న కౌలు రైతులు పంటనష్టం, రైతు భరోసా, పంటల బీమా, బ్యాంకు రుణాలను దక్కించుకోలేక పోతున్నారన్నారు. ఈ క్రాప్ నమోదు కార్యాలయాల్లో కూర్చుని భూ యజమానుల పేరిట చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ వ్యవసాయ భూమిలో 80శాతం భూమిని సాగు చేస్తుంది కౌలు రైతులేనని తెలిపారు. కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎన్ని రకాలుగా చెబుతున్నా ప్రభుత్వం పెడచెవిన పెడుతోందన్నారు. 2011లో కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కౌలు రైతు రక్షణ చట్టం చేశారని, కౌలు రైతులకు ఎల్ఈసీ కార్డులు ఇస్తామని చెప్పారని, దాని ద్వారా కౌలు రైతులు నేరుగా లబ్దిపొందవచ్చని చెప్పారని గుర్తు చేశారు. కేవలం రెండు మూడు లక్షల మందికే ఎల్ఈసీ కార్డులు జారీ చేశారని, వాటి ద్వారా కూడా ప్రయోజనం శూన్యమేనన్నారు. భూమ్మీద కష్టించి పనిచేసే కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోకుంటే నష్టాలతో ఆత్మహత్యలకు పాల్పడతారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.వేణుగోపాలరావు మాట్లాడుతూ కౌలు రైతులను ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసి, వారిని వ్యవసాయానికి దూరం చేసి, కార్పోరేట్ వ్యవసాయానికి కొమ్ముకాసేందుకు కుట్ర పన్నుతోందన్నారు. దీనిని ప్రతిఘటించి, ఢిల్లీలో జరిగిన రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో కౌలు రైతులు పోరాటానికి సిద్ధం కావాలన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి భైరగాని శ్రీనివాసరావు నివేదికను ప్రవేశ పెట్టగా, చర్చల అనంతరం ఆమోదించారు. సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, సిఐటియూ జిల్లా కార్యదర్శి కె.బాబుప్రసాద్, రైతు నాయకులు ములకా శివసాంబిరెడ్డి ప్రసంగించారు.



మహాసభలో మాట్లాడుతన్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, వేదికపైన రాష్ట్ర అధ్యక్షులు ఎం.హరిబాబు తదితరులు

మహాసభలో పలు తీర్మానాలు ఆమోదం

మహాసభలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలని, భూయజమానుల అంగీకారంతో పని లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న కౌలు రైతులు, గ్రూపుల రుణాలను ఎత్తివేయాలని, గుర్తింపు కార్డులతో పనిలేకుండా పంట నమోదు చేయాలని, గుంటూరు చానల్‌ను పర్చూరు వరకూ పొడిగించేందుకు రూ.113 కోట్లు వెంటనే విడుదల చేయాలని, కేరళ తరహాలో రైతు విమోచన చట్టం తేవాలని తీర్మానించారు.

నూతన జిల్లా కమిటీ ఎన్నిక

అధ్యక్ష,కార్యదర్శులుగా మన్నవ, భైరగాని

కౌలు రైతు సంఘం జిల్లా కమిటీని 20 మందితో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా మన్నవ నాగమల్లేశ్వరరావు, భైరగాని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా కొత్త శివనాగేశ్వరరావు, ములకా శివసాంబిరెడ్డి, బొట్ల రామకృష్ణ, సహాయ కార్యదర్శులుగా దాసరి విజయలక్ష్మి, పల్లె కృష్ణ మరో 13 మందిని ఎన్నుకున్నారు.



మన్నవ నాగమల్లేశ్వరరావు, భైరగాని శ్రీనివాసరావు

పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించండి : సిఐటియు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని పారిశుధ్య కార్మికుల గోడు ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదని, నాలుగవ నెల గడుస్తున్నా పెండింగ్ జీతాలు చెల్లించకపోవడమే సంక్షేమ రాజ్యమా.. అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ ప్రశ్నించారు. కార్మికులకు పని భద్రత, పెండింగ్ జీతాలు చెల్లించాలని కోరుతూ తుళ్లూరులో జరగనున్న రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని కోరారు. రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం అధ్యక్షురాలు చెరుకూరి సుశీల అధ్యక్షతన తుళ్లూరులో ఆదివారం రాత్రి జరిగిన రాజధాని 29 గ్రామాల పారిశుధ్య కార్మికుల విస్తృత సమావేశంలో నేతాజీ మాట్లాడారు. పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం మానవత్వం లేకుండా వ్యవహరించడం ఏమాత్రం సరైంది కాదన్నారు. సుమిత్ ఏజెన్సీ టెండర్ డిసెంబర్ నెలతో పూర్తికావస్తుందని అధికారులు చెబుతున్నారని, మరి జనవరి నుండి కొత్త టెండర్ ఎందుకు పిలవడం లేదని అన్నారు. జనవరి నుండి కొత్త టెండర్ పిలిచి కార్మికులకు పని భద్రత కల్పించాలని నేతాజీ కోరారు. రాజధాని గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులతో పాటు అసెంబ్లీ, సచివాలయం,హైకోర్టులో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కార్మికులను కూడా అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ లోకి తీసుకొని, వారికి పని భద్రత కల్పించి జీతాలు పెంచాలని అన్నారు. రాజధాని ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ సిఐటియు అండగా నిలుస్తుందని, వారి సమస్యలు పరిష్కారం అయ్యేదాకా పోరాడుతుందని తెలిపారు. రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి మాట్లాడుతూ నెలరోజుల నుండి రాజధానిలోని 29 గ్రామాల పారిశుధ్య కార్మికులు వివిధ రూపాలలో నిరసనలు వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, గ్రామాల్లో రాజకీయ నాయకులకు, పెద్దలకు మొర పెట్టుకున్నా కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎటువంటి హామీ దొరకలేదని అన్నారు. రాజధాని కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా గత్యంతరం లేని పరిస్థితుల్లో నిరాహార దీక్షలకు పూనుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాజధాని పారిశుధ్య కార్మికులకు పని భద్రత కల్పించాలని, వారికి మూడు నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు , నాయకులు రాచూరి వేణు, జి బుజ్జి, వల్లభాపురం వెంకటేశ్వరరావు, ఎల్ సుఖవేణి, నంబూరు రేణుక, ఎన్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వై నేతాజీ, వేదికపైన ఎం రవి తదితరులు

దిశ పోలీస్‌స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు దిశా పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్‌పి ఆరిఫ్ హఫీజ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, సిబ్బంది పనితీరును, డ్యూటీల నియామకం, అంశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. స్టేషన్ లో నమోదైన వివిధ కేసులకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఫిర్యాదు చేయుటకు వచ్చే మహిళ ఫిర్యాదులుదారులు తో మర్యాదగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని వారికి న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో దిశా వాహనాలు పరిశీలించి, ప్రతిరోజు సదరు దిశ వాహనాలను మహిళా పోలీసులకు కేటాయించి సదరు మహిళ పోలీసు కాలేజీల దగ్గర, స్కూల్ దగ్గర విజిబుల్ గా ఉండే విధంగా చూడాలని దిశ పోలీస్ స్టేషన్ సిఐ సురేష్ బాబుని ఆదేశించారు.

విలువలతో కూడిన విద్యనందించాలి

వివిఐటి బాలోత్సవ్ ముగింపు వేడుకల్లో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు : నంబూరులోని వివిఐటి ఇంజినీరింగ్ కాలేజిలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న బాలోత్సవ్ సోమవారం అనందోత్సాహాల మధ్య ముగిసింది. ముగింపు వేడుకల్లో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే కిలారు రోశయ్య, ఎపిఎస్ఎస్‌డిసి ఛైర్మన్ చల్లా మధుసూదన్‌రెడ్డి, కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. దాదాపు 25000 మంది విద్యార్థులు బాలోత్సవ్‌లో పాల్గొన్నట్లు వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ భవిత్ సమాజ ప్రగతి నేటి పిల్లలపైనే ఆధారపడి ఉందని, వారికి విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ బాలోత్సవ్‌లో ఎన్నో మధురానుభూతులను, స్మృతులను పంచుకొని ఆనందంతో గడిపారని వాటిని జీవితాంతం గుర్తుంచుకుంటారని అన్నారు. కార్యక్రమంలో అబ్బురపరిచిన విన్యాసాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. క్లే మౌల్డింగ్, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, జానపద నత్యాలు, శ్లోక పఠనానికి మంచి స్పందన వచ్చింది. విజేతలకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సెక్రెటరీ ఎస్.బదరీ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ ఎం.శ్రీకృష్ణ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మల్లి కార్జునరెడ్డి, కన్వీనర్ డాక్టర్ కె.గిరి బాబు పాల్గొన్నారు.



విద్యార్థినులతో సజ్జల, రోశయ్య, విద్యాసాగర్ తదితరులు

రేషన్ బియ్యం అక్రమ నిల్వలు స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చిలకలూరిపేట అంబేద్కర్ కాలనీ లో రేషన్ డిపోను విజిలెన్సు అధికారులు సోమవారం తనిఖీ చేశారు. దుకాణాల్లో ఉండాల్సిన సరుకు 6.72 క్వింటాళ్లు కాగా 34.50 క్వింటాళ్ల బియ్యం అధికంగా ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ఈ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలిచేందుకు ప్రయత్నిస్తుండగా అధికారులు పట్టుకున్నారు. డిపో డీలరు దార్ల ఏలియా, బియ్యం తరలింపు దారులు కొప్పురావూరు మస్తాన్‌రావు, కారుమూరి చిరంజీవి, దేవరకొండ శ్రీనుపై కేసు నమోదు చేసినట్టు అధికారులు తెలిపారు. 34.50 క్వింటాళ్ల బియ్యంతో పాటు ఆటో, మోపెడ్ స్వాధీనం చేసుకున్నారు. డిపో డీలర్ దార్ల ఏలియా మరియు అక్రమ వ్యాపారమునకు సహకరించు చున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయవలసిందిగా విజిలెన్స్ అధికారులు ఆదేశిం చారు. ఈమేరకు స్థానిక రెవిన్యూ ఇనెసెక్టర్ చిలకలూరిపేట టౌన్ పోలీస్ స్టేషన్ కేసు నమోదుచేశారు. విజిలెన్సు సిఐ ఎ.శ్రీహరి రావు, తహశీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఇద్దరు సచివాలయ సెక్రెటరీలు సస్పెన్షన్

ప్రజాశక్తి-గుంటూరు : నగరంలోని వార్డ్ సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా సమయ పాలన పాటిస్తూ, పని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ కెవిపి కాలనీలోని 74వ వార్డు సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయ కార్యదర్శుల హాజరు సక్రమంగా లేకపోవడం, పని వేళల్లో మూవ్మెంట్ రిజిస్టర్ లో నోట్ చేయకుండా వెళ్ళడం, ప్రభుత్వ పథకాల జాబితాలు, పోస్టర్‌లు క్రమ పద్దతిలో లేక పోవడం, లబ్దిదార్లుల సంఖ్యపై అవగాహన లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసి, అడ్మిన్, వెల్ఫేర్ కార్యదర్శులను సస్పెండ్ చేయాలని, రైస్ కార్డ్స్ లిస్ట్ అప్ డేట్ చేయకపోడంపై వి.ఆర్.ఓ.కి, పర్యవేక్షణ లోపంపై నోడల్ అధికారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. పర్యటనలో సెక్టోరల్ అధికారి కొండారెడ్డి, స్థానిక సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరలను ఎస్‌సి, ఎస్‌టిల్లో చేర్చండి

సిఎంకు చంద్రగిరి ఏసురత్నం వినతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : రాష్ట్రంలో రాజకీయంగాను, ఆర్థికంగానూ, సామాజిక పరం గానూ వివక్షను ఎదుర్కొంటున్న వడ్డెర కులస్తులను షెడ్యూలు కులాలు లేదా షెడ్యూలు తెగల జాబితాల్లో చేర్చాలని గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నం సిఎం జగన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సిఎంను కలిసి వినతిపత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన సిఎం ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను సీనియర్ ఐఎఎస్ అధికారి సాల్మన్ ఆరోక్యరాజ్‌కు ఇవ్వాలని చంద్రగిరికి సూచించారు. ఈమేరకు సోమవారం సిఎం క్యాంపు కార్యాలయంలో ఐఎఎస్ అధికారి సాల్మన్ ఆరోక్యరాజ్ ను కలిసి పూర్తి వివరాలు అందించినట్లు చంద్రగిరి ఏసురత్నం మీడియాకు తెలిపారు. వడ్డెర జాతి అభివృద్ధికి సీఎం జగన్ ఇచ్చిన అవకాశంను సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. వడ్డెర కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా పారిశ్రామికంగానూ వడ్డెర జాతి ఎదగాలన్న, ఆత్మగౌరవంతో సమాజంలో రాణించా లన్న ఎరుకల యానాది లంబాడి తోపాటు వడ్డెరలను కూడా ఎస్టి జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం నివేదిక పంపాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు.



నగరంపాలెం అవుట్ పోస్టు సందర్శన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : నగరం పాలెం అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్‌పి ఆరిఫ్ హఫీజ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి పోలీస్ ఔట్ పోస్టులోని సిబ్బందికి కావలసిన మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. స్టేషన్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వారి సమస్యల తెలియపరచ డానికి, సత్వరమే చర్యలు తీసుకొనుటకు పోలీస్ అవుట్ పోస్టు ఉపయోగపడుతుందని తెలియజేశారు. నగరం పాలెం సి ఐ హైమా రావు, స్పెషల్ బ్రాంచ్ సి ఐ నరసింహ రావు, ఆర్ఐ రాజారావు పాల్గొన్నారు.



చిప్స్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు : చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజి, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఫార్మసీ ప్రాక్టీస్ డిపార్ట్‌మెంట్ సహకారంతో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ఓబులనాయుడుపాలెంలో ఉచిత షుగర్, రక్త పరీక్షల శిబిరం నిర్వహించారు. ఆహార నియమాలు, జాగ్రత్తలపై అవహన కల్పించారు. రెండు వందల మంది వరకూ పరీక్షలు చేయించుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర్ తెలిపారు భరణి ఒబేసిటీ, క్లినిక్ సహకారంతో అధ్యాపక, సిబ్బందికి షుగర్, బిపి, హెచ్‌బిఎ1సి పరీక్షలు నిర్వహించారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి- వినుకొండ

స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం చిల్డ్రన్ డే సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. బార్ అసోసియేషన్ కోశాధికారి పి వి రమణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో దిశ, పోక్సో చట్టాలు, బాలల హక్కులపై న్యాయవాదులు వివరించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

టిడిపి అభివృద్ధికి శ్రమించిన వ్యక్తి పోట్ల

ప్రజాశక్తి-ఈపూరు

టిడిపి కార్యకర్తలు ఉత్సాహాన్ని నింపి గ్రామ స్థాయిలో తెలుగుదేశం పార్టీ అభివద్ధికి కషి చేసిన వ్యక్తి పోట్ల నాగేశ్వరరావు అని నరసరావుపేట పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని బోడేపూడివారిపాలెం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోట్ల నాగేశ్వరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన పోట్ల నాగేశ్వరరావు విగ్రహాన్ని, నందమూరి తారక రామారావు విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సోమవారం ఆవిష్కరించారు.

కొలనుకొండ డంపింగ్ యార్డ్ లో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్: మంగళగిరి- తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొలనుకొండ డంపింగ్ యార్డ్ లో సోమవారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. గుర్తుతెలియని వ్యక్తులు డంపింగ్ యార్డ్ లో నిప్పు అంటించడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

రూ.1.50 లక్షల విలువచేసే బంగారం మాయం

ప్రజాశక్తి - తాడేపల్లి: తాడేపల్లి బైపాస్‌రోడ్డులోని ఉషోదయ సూపర్‌మార్కెట్ మేనేజర్ రాజశేఖరరెడ్డికి సంబంధించి రూ.1.50లక్షలు విలువచేసే బంగారం చోరీకి గురైంది. దీనికి సంబంధించి తాడేపల్లి పోలీసులు, బాధితుల కథనం ఇలా ఉంది. రాజశేఖరరెడ్డి ఆదివారం రాత్రి సూపర్ మార్కెట్ ఆవరణలో బైకు పార్కింగ్‌చేసి షోరూమ్ లోపలికి వెళ్ళాడు. తిరిగి వచ్చేసరికే బైకు ఆయిల్ ట్యాంకుపై ఉన్న కవరు చోరీకి గురైందని గమనించాడు. అందులో లక్షన్నర రూపాయలు విలువచేసే బంగారం బ్రేస్‌లెట్, ఉంగరం, ఉండటంతో వెంటనే తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదుచేశాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేశారు.

చీరల చోరీ కేసులో ఇద్దరు మహిళలు అరెస్ట్

ప్రజాశక్తి - మంగళగిరి:చీరలు దొంగతనం చేస్తూ పోలీసుల కళ్ళు కప్పి తిరుగుతున్న ఇద్దరు మహిళలను మంగళగిరి పట్టణ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. నిందితులను మీడియా ముందు ప్రవేశ పెట్టారు.ఈ సందర్భంగా పట్టణ సిఐ బి.అంకమ్మరావు మాట్లాడుతూ ఈ ఏడాది మేలో పాత బస్టాండ్ ఎదురుగా చిన పంజా వీధిలోని వస్త్ర దుకాణం వనిత కలెక్షన్స్‌లో గుర్తుతెలియని ఐదుగురు మహిళలు వచ్చి రూ.30 వేల విలువ చేసే చీరలను ఎత్తుకుపోయినట్లు దుకాణ యజమాని అన్నం వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో డి.ఎస్.పి. జె. రాంబాబు నేతృత్వంలో విచారణ చేపట్టి,ఈ కేసును ఛేధించామన్నారు.

కారు ఢీకొట్టి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



ప్రజాశక్తి - నకరికల్లు: కారు ఒక వ్యక్తిని ఢీకొట్టడంతో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ కోటేశ్వరావు తెలిపిన వివరాలు ప్రకారం గుండ్లపల్లి గ్రామానికి చెందిన చింతల చెరువు శ్రీనివాసరావు(76)సం. సెంటర్ కు వెళుతుండగా మాచర్ల వైపు వెళుతున్న కారు ఢీకొట్టడంతో గాయాల పాలయ్యాడు. వెంటనే అతనిని 108 లో నరసరావుపేట లోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మతుని కుమారుడు మరియదాసు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ తెలిపారు.

జిల్లా జడ్జిగా రాచపూడి శ్రీదేవి



ప్రజాశక్తి - గుంటూరు లీగల్

డిగ్రీ చదువు అనంతరం పోలీసు ఆఫీసర్‌ను వివాహం చేసుకుని ఇద్దరు పిల్లల్ని చదివించుకుంటూనే తన జీవితంలో న్యాయమూర్తి కావాలనే కలను సాకారం చేసుకున్నారు రాచపూడి శ్రీదేవి. తన భర్త పల్నాడు దిశ డీఎస్పీ రవిచంద్ర సహకారంతో న్యాయశాస్త్రం అభ్య సించి ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ నుండి బంగారు పతకం సాధించారు. 2013లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా దరఖాస్తు చేసుకుని మొదటి ప్రయత్నంలోనే రాష్ట్రంలోని మూడో స్థానంతో జోన్ పరిధిలో టాపర్‌గా నిలిచారు. 2015లో తెనాలి రెండో జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో ఏపీపీగా చేరి మూడేళ్లపాటు పని చేశారు. 2019లో గుంటూరు ఆరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏపీపీగా పని చేస్తున్నారు. తాను న్యాయమూర్తి కావాలనే కలను వదిలేయకుండా పట్టుదలతో న్యాయమూర్తి పరీక్షలు రాసి గత నెల జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. తెలంగాణ హైకోర్టు నిర్వహించిన జిల్లా న్యాయమూర్తుల పరీక్షలో ఉత్తీర్ణురాలై ఇంటర్వ్యూలోనూ నెగ్గి 45 ఏళ్లకే జిల్లా న్యాయమూర్తిగా ఎంపికయ్యారు.

తాను న్యాయ మూర్తిగా ఎంపికవడానికి సబ్జెక్ట్ పరంగా శిక్షణిచ్చిన హై కోర్టు న్యాయవాది, ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర కార్యదర్శి నర్రా శ్రీనివాస్‌కు శ్రీదేవి కృతజ్ఞతలు తెలిపారు. ఆమెకు గుంటూరు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

భోజనాలు ఏర్పాటు చేసిన డాక్టర్‌కు జెసి అభినందన



డాక్టర్ అనిరుధ్ ఫణి భార్గవ్ ను అభినందిస్తున్న జెసి

ప్రజాశక్తి- నరసరావుపేట

పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులకు నరసరావుపేట పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ కనకగిరి అనిరుద్ ఫణి భార్గవ్ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. పల్నాడు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, కొండవీడు ఈఎన్‌టి హాస్పిటల్ అధినేత డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు స్పందనకు వచ్చే ప్రజలకు భోజనం ఏర్పాట్లు చేసినట్లు డాక్టర్ ఫణి భార్గవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫణి భార్గవ్ ను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ అభినందించారు.

వివాహేతర సంబంధం.. చంపుతానని బెదిరింపు

ప్రజాశక్తి -తాడికొండ : తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకొని, తనను చంపుతానని బెదిరిస్తున్నాడంటూ తాడికొండకు చెందిన కొండా కోటేశ్వరరావు ఫిర్యాదు చేశాడని ఎస్ఐ వి.నరసింహ తెలిపారు. వివరాల ప్రకారం తాడికొండకు చెందిన కోటేశ్వరరావుకు అదే గ్రామానికి చెందిన ధూళిపాళ్ల లక్ష్మికి ఇరవై ఆరేళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమార్తెలు. వాళ్లకు వివాహాలు జరిగాయి. గత ఐదేళ్లుగా కోటేశ్వరరావుకు అనారోగ్య సమస్యలు ఉన్నాయి. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన ధూళిపాళ్ల కిషో ర్‌తో లక్ష్మి వివాహేతర సంబంధం పెట్టుకుని కొనసాగిస్తోంది.ఈ విషయం తెలుసుకున్న కోటేశ్వరరావు ఇది పద్ధతి కాదని, అక్క వరుస అయ్యే తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకుంటున్నావని ఈ నెల 7న కిషోర్‌ను మందలించాడు. 'నా ఇష్టం వచ్చింది చేస్తా. నీవు ఏమి చేస్తావు' అంటూ తన వద్ద ఉన్న ఇనుప రాడ్డుతో కోటేశ్వరరావు కాలుపై కిషోర్ కొట్టడంతో అతని కాలికి గాయమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన అనంతరం కిషోర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

భూ రీసర్వేను పరిశీలించిన జెసి



ప్రజాశక్తి - రొంపిచర్ల

మండలంలో సంతగుడిపాడు, రొంపిచర్లలో చేపట్టిన భూ రీసర్వేను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సోమవారం పరిశీలించారు. పనులను పారదర్శకంగా, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రీ సర్వే పూర్తయిన తర్వాత రైతులకు వారి అనుమతితో భూ హక్కు పత్రాలను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ ఎం.శేషిరెడ్డి, తహశీల్దార్ జె.శ్రీనివాసరావు, మండల సర్వేయర్ జి.భాగ్యలక్ష్మి, విఆర్ఒ పి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

స్పందనకు ఫిర్యాదులు నిల్

ప్రజాశక్తి-పిడగురాళ్ల

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి ఎటువంటి ఫిర్యాదులు అందలేదని తహశీల్దార్ చక్రవర్తి అన్నారు. పిడుగురాళ్ళ ప్రజలు స్పందన ద్వారా వారి సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని,ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

నరసరావుపేట టూటౌన్ ఎస్ఐగా రహంతుల్లా



ప్రజాశక్తి - నరసరావుపేట:టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా రహంతుల్లా సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో దాచేపల్లిలో పని చేసిన ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ నియమితులయ్యారు. నూతన ఎస్ఐకు సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

విద్యతో పాటు ఆట పాటలకు ప్రాధాన్యత

ప్రజాశక్తి- వినుకొండ:తమ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు ఆట పాటలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్థానిక విష్ణు కుండి నగర్ లోని వాసవి హైస్కూల్ ప్రిన్సిపాల్ నాగోతు అనిల్ కుమార్ తెలిపారు. సోమవారం బాలల దినోత్సవం పురస్కరించుకొని తమ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేసినట్లు తెలిపారు. తమ పాఠశాలను ప్రశాంత వాతావరణంలో అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యాబోధన చేస్తున్నట్లు చెప్పారు.

విద్యార్థులకు భోజన ప్లేట్లు వితరణ



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఏటుకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు 150 భోజన ప్లేట్లను జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ వేమూరి నాగ శంకర్ సోమవారం బహుకరించారు.వాసవి బిజి నెస్ గ్రూప్ వనిత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. గ్రంధి ధనలక్ష్మి, కోశాధికారి త్రిపురమల్లు వాణి నిర్మల, కళ్యాణి, సత్యవతి,కార్యదర్శి నాగ సుజాత తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలి

గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించిన గుంటూరు జిల్లా కలెక్టర్



ప్రజాశక్తి- విలేకరుల యంత్రాంగం

జాతీయ 55వ గ్రంథాలయ వారోత్సవాలు స్థానిక అరండల్ పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం ఉదయం ప్రారంభమైనాయి. జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, ఎమ్మెల్యే డొక్కా మాణిక్య వరప్రసాదు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ తది తరులు ప్రారంభ వేడుకల్లో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల విద్యార్థులకు విజ్ఞానంతోపాటు, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. కంప్యూ టర్లు, ట్యాబులు, అంతర్జాలంతో పాటు గ్రం థాలయములోని పుస్తకాలను కూడా చదివి ఎంతో జ్ఞానాన్ని పెంపొందిం చుకోవచ్చన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించాలన్నారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం ద్వారా మనో వికాసాన్ని పొంది తమలోని సృజనాత్మకతను వెలికితియవచ్చన్నారు. బత్తుల దేవానంద్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయాలను పాఠకులు, విద్యార్థులు, నిరుద్యోగుల అవసరాలకు అనుగుణంగా, ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానముతో అభి వృద్ధి పరచినట్లు చెప్పారు. వారోత్సవాల్లో భాగంగా 14వ తేది నుండి 20 వ తేది వరకు పలు కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి చిన్నసాని శ్రీనివాస రెడ్డి, సెయింట్ ఇగ్నేషియస్ స్కూల్ ప్రిన్సిపల్ జి. మరియ రాణి, మిర్చి యార్డు డైరెక్టర్ దర్శనపు జయ కుమారి, జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథపాలకురాలు కే. ఝాన్సీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. **తాడేపల్లి:** తాడేపల్లిలోని శాఖా గ్రంథాలయంలో ప్రారంభమయ్యాయి. ముందుగా భారత ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాలబాలికల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ప్రతి ఏటా బాలల దినోత్సవం సందర్భంగా పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు వక్తలు తెలిపారు. మొదటిరోజు దేశభక్తి గీతాలు పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో భగవాన్ ప్రైవేట్ స్కూల్, రవీంద్రభారతి స్కూల్ ఉపాధ్యాయులు కెఎస్. రామ్‌చరణ్, కె.శ్రీనివాసరావు, రాధిక, గ్రంథాలయ అధికారి ఎస్‌కె. నాగూర్‌బాషా పాల్గొన్నారు. గుంటూరు జిల్లా తెనాలిలోని స్థానిక నెహ్రూ రోడ్ లోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను ఎమ్మెల్యే శివకుమార్ ప్రారంభించారు. ప్రత్తిపాడు, పెదనందిపాడు, పెదరావూరు, కొలిపర మండలంలోని గుదిబండివారి పాలెం, మున్నంగి, తూము లూరులలో, మండల కేంద్రాలు అమ రావతి, మేడికొండూరు, ఫిరంగిపురంలలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట, మాచర్ల, కారెంపూడి, గురజాల, పిడుగురాళ్ల, పెదకూరపాడు, సత్తెనపల్లి, మండల కేంద్రాలు రాజుపాలెం, నాదెండ్ల, ఈపూరులలోని గ్రంథాలయాల్లో వారో త్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వపోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.



తాడేపల్లిలో..

ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

ప్రజాశక్తి- జిల్లా యంత్రాంగం

గుంటూరు:భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జాతీయ బాలల దినోత్సవ వేడుకలు నగరంలోని పలు విద్యా సంస్థల్లో ఘనంగా జరిగాయి. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి, బహుమతులు అందచేశారు.

ప్రజ్ఞ స్కూల్లో.. స్థానిక నగరంపాలెంలోని ప్రజ్ఞ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా జవహరల్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్, ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పూలమాల వేసి నివాళు లర్పించారు. నెహ్రూ గుణగణాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి, బహుమతులు అందచేశారు. **ఎసిఎంఇ స్కూల్లో..** పొత్తూరులోని ఎసిఎంఇ పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ క్రీడలకు నగర మేయర్ కావటి శివనాగమనోహర్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వినయ్, పీడీ ప్రభు కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. **గీతాంజలి హైస్కూల్‌లో..** స్థానిక రామిరెడ్డి నగర్, ఏటి అగ్రహారంలో గీతాంజలి హైస్కూల్‌లో నిర్వహించిన చిల్డ్రన్స్ డే వేడుకల్లో స్కూల్ డైరెక్టర్ షేక్.హుస్సేన్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. పాఠశాల హెచ్‌ఎం షేక్.షంషాద్‌భాను తదితరులు పాల్గొన్నారు. **కెఎల్‌పి స్కూల్లో..**స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన చిల్డ్రన్స్ డే వేడుకలను పాఠశాల ఏఒ కె.వెంకటరావు, ప్రిన్సిపాల్ వై.రధినీచౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రముఖుల వేషధారణలతో, సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. **సుమేధా స్కూల్లో..**స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో గణిత శతావధాని చిన్నారి అనఘా లక్ష్మిని, యోగా వరల్డ్ ఛాంపియన్ చిర్రా విశ్వనాధరెడ్డిని, వారి తల్లిదండ్రుల్ని సత్కరించారు. **భాష్యం విద్యా సంస్థల్లో...**భాష్యం విద్యా సంస్థల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గోరంట్లలోని భాష్యం గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో ప్రముఖ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భాష్యం పూర్వ విద్యార్థి, ఐఎఎస్, సిఐఎస్‌ఎఫ్ కమాండెంట్ ఎస్.కిరణ్, భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ భాష్యం హనుమంతరావు, అడ్వైజర్ మెఖెల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు. **తాడేపల్లి రూరల్:** ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్లో సోమవారం బాలల దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు, నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాకమాను జోజప్ప, బుజ్జి బాబు, రమణమ్మ పాధ్యాయులు పాల్గొన్నారు. **మెల్లంపూడిలోనీ ఎలిమెంటరీ పాఠశాలలో** రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. రోటరీ క్లబ్ నిర్వాహకులు జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి ప్రసంగించారు. ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ అసిస్టెంట్ జి వెంకటరత్నం,క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **చేబ్రోలు:** చేబ్రోలు ప్రెసిడెన్సీ పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవంలో పాఠశాల డైరెక్టర్ వాసిరెడ్డి బన్ బాబు పాల్గొని మాట్లాడుతూ బాలలు వారికి నచ్చిన మహనీయుల వస్త్రధారణ ,వేషధారణలతో అలరించారని, వారి అడుగు జాడల్లో నడవాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆశాలత, సిబ్బంది పాల్గొన్నారు. **మంగళగిరి:**మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి జరిగింది. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పార్టీ ఇంచార్జి షేక్ సలీం, పట్టణ అధ్యక్షులు గోలి నాగకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుర్రా పున్నారావు, నాయకులు ఆర్. హనుమంతరావు, కె.జీవన్ సాగర్, గోలి సాంబశివరావు, జి. వెంకయ్యలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదితరులు పాల్గొన్నారు.

తెనాలి:స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చిన్నారులు వివిధ వేషధారణలతో సందడి చేశారు. గాంధీ, నెహ్రూ, అల్లూరి సీతారామరాజు, రాణీ రుద్రమదేవి వేషదారణలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. బాలల దినోత్సవం గురించి మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి, ఎగ్జికూటివ్ డైరెక్టర్ గీతాకాంత్ దాసరి విద్యార్థులకు వివరించారు. **వివేకానంద సెంట్రల్ స్కూల్‌లో..**స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని శ్రీ వివేకానంద సెంట్రల్ స్కూల్‌లో డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణరావు అధ్యక్షతన జరిగిన బాల దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్యఅతిదిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు. చిన్నారులు పలు దేశభక్తి గీతాలు, జానపద గీతాలకు చిన్నారులు నృత్యం చేశారు. **అమరావతి :**మండల పరిధిలోని మండెపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బాలలు దినోత్సవ వేడుకల్లో సత్తెనపల్లి డిడిఓ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ,వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మండెపూడి యంపిపిఎస్(జెబి) పాఠశాల, జెపిహెచ్.ఎస్ మండెపూడి పాఠశాలలకు వెళ్లి ఆయా తరగతు విద్యార్థులు,ఎండిఎం తదితర రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. **మునుగోడు హైస్కూల్లో** మండల పరిదిలోని మునుగోడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించి, వివిధ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి పేరెంట్స్ కమిటీ ఛైర్మన్, సభ్యులు, సలాలుద్దీన్, పి.శివమ్మ, ప్రముఖ విద్యావేత్త బి.శివరామయ్య, పాల్గొన్నారు. **గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ ఆధ్వర్యంలో** గుంటూరు జిల్లా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ సహకారంతో అమరావతి పోలీస్ స్టేషన్లో ఎస్సై కోటేశ్వరరావు, ఎస్సై వెంకటేశ్వరరావులు సోమవారం బాలల దినోత్సవం సందర్భంగా గోడ పత్రికను ఆవిష్కరించారు.**క్రోసూరు:** క్రోసూరు సెంటెన్స్ స్కూల్లో మండల జడ్‌పిటిసి నెంబర్ జమ్మిలా గఫూర్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థులకు నగదు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్ మిస్సెస్ సిస్టర్ మేరీ రజిత, పాల్గొన్నారు.**మాచర్ల :** స్థానిక క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బాలల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమీషనర్ ఇవి రమణబాబు హజరై ప్రసంగించారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతురావు తదితరులు పాల్గోన్నారు. **లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో :** లయన్స్ క్లబ్ అఫ్ పల్నాడు ఫాస్టు రీజియన్ చైర్మను చుండూరు వెంకటేశ్వర్లు జవహర్‌లాల్ నెహ్రు విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు విడేల శ్రీనివాసరావు, సికిందర్‌బాషా, కోశాధికారి కె.అంకా ప్రకాష్, పాల్గోన్నారు. **మేడికొండూరు:** మండలంలోని డోకిపర్రు ఎంపీయుపి స్కూల్లో జరిగిన బాలల దినోత్సవంలో ముఖ్యఅతిథిగా జడ్‌పిటిసి సభ్యులు కందుల సిద్ధయ్య పాల్గొని మాట్లాడారు. పలు రకాల వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఉడత ప్రభాకర్, పి.శ్రీనివాసరావు, పలువురు అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.**ముప్పాళ్ల :**గోళ్ళపాడు ఎంపియూపి పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవంలో ముప్పాళ్ల చైతన్య గోదావరి బ్యాంకు మేనేజర్ కిషన్ పాల్గొన్ని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నార్నెపాడు జిఎంఆర్ పాఠశాలలో ఐకు కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ జి.శివకుమార్ రెడ్డి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.**నూజెండ్ల:** మండలంలోని పాత నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో వరల్డ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముని రెడ్డి వారి సతీమణి శివలక్ష్మిలు పాల్గొని విద్యార్థుల గేమ్స్‌కు ఉపయోగపడే టీ షర్టు, షాట్లు అందజేశారు. అలాగే చాక్లెట్లు, మిఠాయిలు మంచి పెట్టి, పెన్నులు బహూకరించారు. సిహెచ్. రామకృష్ణ, ఏ చెంచారావు, కె.రేణుక, ఎస్‌డి. జాకిర పర్వీన్‌లు పాల్గొన్నారు.**పిడుగురాళ్ళ:**పట్టణంలోని పలు పాఠశాలలళక్ష బాలల దినోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని శ్రీవిజ్ఞాన్ విద్యా సంస్థల ఆద్వర్యలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం ధనలక్ష్మీ ఆటలపోటీలలో గెలుపోందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.



గుంటూరు గీతాంజలి స్కూల్



గుంటూరు ప్రజ్ఞ స్కూల్



గుంటూరు సుమేధా స్కూల్



చేబ్రోలు ప్రెసిడ్నీలో..



వడ్డేశ్వరంలో ..



మెల్లంపూడిలో..



పెదనందిపాడు రూరల్‌లో..



గుంటూరు కెఎల్‌పిలో ..

పెదకూరపాడు: పెదకూరపాడులోని విజయ విద్యా విహార్‌లో బాలల దినోత్సవంలో మండల తహాశీల్దార్ క్షమారాణి, ఎండిఓ నరసింహారావు, ఎంఈఓ ప్రసాద్ రావులు పాల్గొని బాలల దినోత్సవం గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొమ్మాలపాటి శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. **పెదనందిపాడు రూరల్** :కాకుమాను మండలం అప్పాపురం ఎంపీపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గేరా మోహనరావు ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పలు రకాల పోటీలు, నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయుని మహమ్మద్ షహనాజ్ బేగం, విద్యార్థులు పాల్గొన్నారు. **పొన్నూరు రూరల్ :** సెయింట్ థామస్ కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్ పిడి థామస్ రోజ్ థామస్ బాలల దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి భవనం పద్మలీల, ఎంపిడిఒ శేషమాంబ,స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు. **ఫిరంగిపురం** :ఫిరంగిపురం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని పి.సత్య శిరీష ఆఫీస్ సబర్డినేట్ జేమ్స్‌బాబు ఆధ్వర్యంలో ఎంపిపి షేక్ షహే లా నర్గీస్ సలీం జ్యోతి వెలిగించి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు పొనుగుపాడు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జెడ్‌పిపి దాసరి కత్తి రేణమ్మ, ఎంపీపీ అదనపు తరగతి గదుల శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.మధుసూదనరావు, ఎంపీటీసీ టి. పెద్ద లక్ష్మయ్య,విద్యార్థులు పాల్గొన్నారు.**రొంపిచర్ల:** మండలంలోని సంతగుడిపాడు శాఖా గ్రంథాలయంలో జరిగిన బాలలదినోత్సవ వేడుకల్లో గ్రామ మాజీ సర్పంచ్ పల్లకి అంజనారెడ్డి, శాఖా గ్రంథాలయాధికారి వజ్రాల ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక సుబ్బారెడ్డి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. **విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ:** స్దానిక బొడ్రాయిసెంటర్లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(న్యూ)లో సోమవారం స్పిక్ అండ్ గ్రీన్ ఫెర్టిలైజర్స్ కంపెనీ వారు విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు, జామండ్రీ బాక్స్‌లు పంపిణీ చేశారు. నెహ్రూ జయంతి సందర్భంగా కేట్‌ను కట్ చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్, స్పిక్ అండ్ గ్రీన్ ఫెర్టిలైజర్స్ కంపెనీ ప్రతినిధులు కె.నాగేశ్వరరెడ్డి ,జె.రామయ్య, పల్నాడు జిల్లా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎం. ఉమామహేశ్వరరెడ్డిలు పాల్గొన్నారు. **సత్తెనపల్లి రూరల్:** కంటెపూడి వరప్రసాద్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల హెచ్‌ఒడి యుగంధర్ రెడ్డి జవహార్ లాల్ నెహ్రూ చిత్రపటానికిపూలమాలలతో నివాళులర్పించారు. నెహ్రూ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్. శ్రీనివాస కుమార్ ,అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.**సత్తెనపల్లి టౌన్ :** పట్టణంలోని ప్రగతి సిబిఎస్ఇ పాటశాలలో విద్యా సంస్థల అధినేత డాక్టర్ మాక్కేన అచ్చయ్య ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన క్రీడల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. హెచ్‌ఎం మస్తానవలి, పీడి ఉపాధ్యాయులు శివరామకృష్ణ పాల్గొన్నారు. **సత్తెనపల్లి:** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జవహర్లాల్ నెహ్రూ జయంతిని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజు పాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నియోజవర్గ ఇంచార్జ్ చొక్కా చంద్రపాల్ పాల్గొని ప్రసంగించారు. **స్థానిక వైయస్సార్ జిల్లా గ్రంథాలయంలో** జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీయన్ ఎన్.వాణి, కళాశాల విశ్రాంత అధ్యాపకులు ఉమామహేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు. **భవిష్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో** ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రతాప్ శాస్త్రి దేశ భక్తి గురించి ప్రసంగించారు. డైరెక్టర్ ఐ.శ్రీధర్ విద్యార్థి దశ నుంచే దేశభక్తి అలవర్చుకోవాలన్నారు. ఆటల పోటీలలో విజేతలకు ఏ సత్యనారాయణ, ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ షరీఫ్‌లు బహుమతులు ప్రధానం చేశారు. **తాడికొండ:** తాడికొండ శాఖగ్రంథాలయంలో తాడికొండ సర్పంచ్ తోకల సరోజిని నరసింహారావు పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో జి.శ్రీనివాసరావు, టి. గిరిధర్ కుమార్, భాస్కరరావు, మల్లేశ్వరి, ప్రమీల పాల్గొన్నారు. **తుళ్లూరు :** మందడం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలల దినోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు.కార్యక్రమంలో గ్రంథాలయాధికారి శ్రీనివాసరావు,వైసిపి నాయకులు మాదల మహేంద్ర ఏ.శ్రీనివాసరావు,బుర్రా శివారెడ్డి,పాల్గొన్నారు. **తెనాలి:** స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని బిసి కాలనీ వేజళ్ళ వెంకటసుబ్బారావు స్మారక మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు పాఠశాల భవనదాత వేజళ్ళ ఉమామహేశ్వర్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. వేజళ్ళ వెంకటసుబ్బారావు మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా సామగ్రి, కథల పుస్తకాలు, కాపీరైటింగ్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవేశ్వరరావు పాల్గొన్నారు. **పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో**స్థానిక కొత్తపేటలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షులు మాచిరాజు రామకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత నెహ్రూ చిత్రపటానికి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మహ్మద్ హజ్గర్ ఆలీ, బొమ్మదేవర వెంకటేశ్వరరావు, డివిఎల్ సోమయ్యశాస్త్రి, లక్ష్మణరావు పాల్గొన్నారు. **వినుకొండ:** స్థానిక గీతమ్స్ హైస్కూల్‌లో, కొత్తపేటలోని గీతమ్స్ బ్లూమ్స్ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. చిన్నారులు వివిధ వేషధారణలతో అలరించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.**స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో** ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి, భారత ప్రథమ విద్యాశాఖ మంత్రి స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ప్రిన్సిపల్ టి ప్రభాకర్ రావు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. **వితంరాజుపల్లి బదిలీల పాఠశాలలో** వినుకొండ దస్తావేజు లేఖర్లు ఘంటారావు ఆచారి రామకృష్ణ బాబు, అమృతపూడి వెంకటరావు,బి. నాగరాజు బాల ఆధ్వర్యంలో జూనియర్స్ సహాయ సహకారాలతో విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. గోనుగుంట్ల శ్రీకాంత్ చాక్లెట్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. **స్థానిక గీతాంజలి స్కూల్లో** విద్యా సంస్థల డైరెక్టర్ వై. శేషగిరిరావు ముఖ్య అధితిగా విచ్చేసి చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.**తాడేపల్లి :** 17 వార్డు రామాలయం వద్ద బాలల దినోత్సవం సందర్భంగా ఐద్వా, బాలల సంఘం ఆధ్వర్యంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించిగెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. రామ్ హాస్పిటల్ డాక్టర్ పలగాని శ్రీనివాసరావు , ఐద్వా పట్టణ అధ్యక్షులు డి. విజయ లక్ష్మి, కార్యదర్శి పి. మౌనిక టీచర్ పాల్గొన్నారు.

స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలి


అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లా స్పందనలో వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి అధికారి సమన్వయంతో పని చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో జిల్లా వ్యాపితంగా వచ్చిన 131 ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రజా ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించని అధికారుల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లాలో 131 ఫిర్యాదులు స్వీకరణ

ఎస్పీ స్పందనకు 63 ఫిర్యాదులు


ఫిర్యాదులు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్

లబ్ధిదారులకు టిడ్కో గృహాలను అందజేయాలి : టిడిపి

టిడ్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలని నరసరావుపేట నియోజకవర్గ టిడిపి బాధ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో స్పందన వినతి పత్రం అందజేశారు. టిడ్కో గృహాల అర్హుల జాబితాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో టీడీపీ నాయకులు మాబు, చితిరాల బాలు, ఇంటూరి వెంకటరావు, పుచ్చకాయల బసవేశ్వరరావు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని వినతి

ఎస్సీ కాలనీ వాసులు, మర్రి చెట్టుపాలెం, రొంపిచర్ల మండలం

తమ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని, సిమెంట్ రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కాలనీలో మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు అధికంగా ఉండి రోగాలపాలవుతున్నాము. ఎస్సీ కాలనీ వాసులకు చెందిన స్మశాన వాటికకు ప్రహరీ గోడ లేకపోవడంతో ప్రజలు బహిర్భూమిగా వాడుకుంటున్నారు. అంత్యక్రియలు చేయాల్సి వచ్చినప్పుడు ఇబ్బందికరంగా ఉంటుంది. సమస్యలను పరిష్కరించంచాలని వినతి.



భూమిలేని పేదలం.. ఆదుకోండి..

డప్పు మరియు జానపద కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చిన దళిత మహిళలు మాట్లాడుతు నిత్యం కూలి పనులు చేసుకొని జీవించే మాకు పోరంబోకు భూములను గుర్తించి కొంత భూమి ఇస్తే కూలీలుగా కాకుండా పంట సాగు చేసే రైతులుగా బతుకుతాము. వెల్దుర్తి మండలం లోని పలు గ్రామాలకు చెందిన దళిత మహిళా కూలీలు స్పందనలో కోరారు.

గుంటూరు జిల్లాలో 153 అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు కలెక్టరేట్‌లోని, ఎస్.ఆర్. శంకరన్ హాల్లో సోమవారం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, డిఆర్‌ఒ కె.చంద్ర శేఖర రావు, డిప్యూటీ కలెక్టర్లు లలిత, భాస్కర్ నాయుడు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన 153 మంది అర్జీదారులు స్పందనలో వినతులను అందజేశారు.ఆయా అర్జీలను కలెక్టర్, జేసీ ఇతర అధికారులు జిల్లా అధికారులకు అర్జీలు అందచేసి, వాటిని సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శ్రీనివాస రెడ్డి, డీఆర్డీఏ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్లు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, డిపిఓ కేశవరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి

గత 20 సంవత్సరాలుగా పని చేస్తున్న పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని తాడి కొండకు చెందిన పంచాయతీ కార్మికు లు అర్జీ అందచేశారు. గత ఆరు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా పెంచలేదన్నారు. కేవలం 11 500 ఇస్తున్నారని, పెరిగిన ధరలతో ఏవిధంగా బ్రతకాలని ప్రశ్నించారు. కొత్తగా చేరిన వారిని పని నుండి తొలగించారని, దీంతో పాత వారిపైనే మొత్తం పనిభారం పడుతుందన్నారు. జీతాలు పెంచాలని అడిగితే చేస్తే చెయ్యండి లేకపోతే లేదని చెబుతున్నారన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో టి.నాగేంద్రం, రెడ్డి వెంకటేశ్వర్లు, ఈగా కోటేశ్వరరావు తదితరులున్నారు.



స్కూల్ స్వీపర్లకు వేతనాలు పెంచాలి

పాఠశాలల్లో పనిచేసే స్వీపర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ జిఎంసి పరిధిలోని స్వీపర్లు అర్జీ అందచేశారు. గత అనేక సంవత్సరాలుగా కేవలం 4వేల జీతంతో పనిచేస్తున్నామన్నారు. పార్ట్‌టైమ్ వర్క్ పేరుతో రోజంతా పనిచేయించుకుంటూ తమ శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కౌన్సిల్‌లో ఫుల్‌టైమ్ వర్కర్లుగా నిర్ణయిస్తూ తీర్మానం ఆమోదించినా వేతనాలు మాత్రం పెంచట్లేదన్నారు. సిఎంకు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఎవ్వరూ పట్టించుకోవట్లేన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు పెంచాలని కోరారు. కనీసం రూ.18వేలు ఇవ్వాలని కోరారు.

ఎస్పీ స్పందనకు 63 ఫిర్యాదులు

ప్రజాశక్తి - నరసరావుపేట

స్పందనలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని ప్రజలలో పోలీస్ వ్యవస్థ పట్ల నమ్మకం, విశ్వాసం పెంపొందేలా కృషి చేయాలని పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి అన్నారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ప్రజల నుండి 63 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. సదరు ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధిత డిఎస్పీలు భాధ్యత వహించాలని ఎస్పీ ఆదేశించారు. కుటుంబ తగాదాలు, ఆస్తి తగాదాలు మరియు ఆర్థిక లవాదేవీలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) జి. బిందుమాధవ్, సత్తెనపల్లి, నరసరావుపేట మరియు దిశా డిఎస్పీ విజయభాస్కర్ రెడ్డి, విజయభాస్కర్, యూ.రవిచంద్ర, దిశా సీఐ సుభాషిణి పాల్గొన్నారు.

అంధుల పోస్టులు భర్తీ చేయాలి

2021-22 సంవత్సరానికిగాను అంధులకు స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ (ఎస్ఆర్‌డి) ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేయాలని విజువల్లీ ఛాలెంజ్‌డ్ యూత్ అసోసియేషన్ నాయకులు అర్జీ అందచేశారు. ఎంతో మంది ఎస్ఆర్‌డి కోసం ఎదురు చూస్తున్నా రని, సరైన జీవనాధారం లేక ఇబ్బంది పడుతున్నామని , కావున వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి పోస్టులు భర్తీ చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో



డి.వినోద్‌కుమార్, యం .ప్రసన్నకుమార్, తదితరులున్నారు.

అల్లుడు నుండి రక్షణ కల్పించాలని వేడుకోలు

అల్లుడి రఫీ నుండి రక్షణ కల్పించాలని, తనపై దాడి చేసి చెయ్యి విరగ్గొట్టి తల పగుల గొట్టాడని, వృద్ధు రాలని కూడా చూడకుండా తన తల్లి చేయి కూడా విరగ్గొట్టాడని దీనిపై వినుకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వినుకొండకు చెందిన పుట్టా లక్ష్మీ తన తల్లి వెంకాయమ్మ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. పుట్టా లక్ష్మీ కుమార్తె హేమను రఫి బలవంతంగా లోబర్చుకొని 8 ఏళ్ల క్రితం వివాహం చేసుకున్నాడని ముగ్గురు సంతానం కాగా చివరగా పుట్టిన ఆడపిల్లను 5 నెలల వయసులో ఏడాదిన్నర క్రితం రూ. 5 లక్షలకు అమ్ముకున్నాడని



విచారణ జరిపి తన మనవరాలి ఆచూకీ కూడా కనిపెట్టాలని ఫిర్యాదు చేశారు. రఫీ నుండి రఫీ కుటుంబ సభ్యుల నుండి రక్షణ కల్పించాలని వేడుకున్నారు.

పారిశుధ్య కార్మికులపై సెక్రెటరీ దుర్భాషలు..

పారిశుధ్య కార్మికు లపై పలకలేని విధంగా దుర్భాషలాడుతున్న వెనిగళ్ల పంచాయతీ సెక్రెటరీ శ్రీని వాసరెడ్డిపై చర్యలు తీసుకోవాలని పారిశుధ్య కార్మికు లు స్పందనలో అర్జీ అందచేశారు. పురు షులు, మహిళలు అని తేడా లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడన్నారు. సెలవులు ఇవ్వట్లేదన్నారు. కనీసం మహిళలు వ్యక్తిగత సమస్యలతో సెలవులు అడిగాని ఇవ్వట్లేదన్నారు. అదేమని అడిగితే ఇష్టం ఉంటే పనిచేయండి, లేదంటే మానేయండి అంటున్నారని వాపోయారు. అలాగే కార్మికుల ఇళ్లకు ట్యాక్స్ వసూలుకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే వేలాది రూపాయాలు



ఒకేసారి వేతనాల నుండి మినహాయించు కున్నారన్నారు. కావున తమకు న్యాయం చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో లక్ష్మీ, కిషోర్‌బాబు, కోటమ్మ ఉన్నారు.

కుమార్తె అదృశ్యంపై ఫిర్యాదు

నరసరావుపేటలో వసతి గృహంలో ఉంటూ బికాం చదువుతున్న రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామానికి చెందిన 17 ఏళ్ల దనుషా భాయ్ గత నెల 10న కళాశాల నుండి వెళ్ళిపోయిందని ఇప్పటి వరకు ఆచూకీ లభ్యం కాలేదని ధనూషా భాయ్ తండ్రి ఆర్టీసీ డ్రైవర్ ఆర్.బి.కె నాయక్, తల్లి లక్ష్మీ భాయ్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తన చరవాణి ద్వారా నంబర్లను సేకరించామని 4 నంబర్ల నుండి తన కుమార్తె ఫోన్ నంబర్‌కు అనేక మార్లు ఫోన్ వెళ్తున్నాయని తన కుమార్తె ప్రాణాలతో ఉందో లేదో కూడా తెలియదని నంబర్ల ఆధారంగా తన కుమార్తె ఆచూకీ కని పెట్టాలని ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ. 1.50 లక్షలు తీసుకొని మోసం చేసిన విశాఖపట్నం సబ్బవరానికి చెందిన చైతన్య కుమార్ పై చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన చల్లా ప్రవీణ్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఎంబిఎ పూర్తి చేసిన అనంతరం హైదరాబాదులో పరిచయ మైన చైతన్య కుమార్ తనకు సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకొని ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడని సబ్బవరం లోని చైతన్య కుమార్ ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు విషయం చెప్పగా విడతల వారిగా ఇప్పటికి రూ. 40 వేలు ఇచ్చి ఇక మా వల్ల కాదు అంటున్నారని తెలిపాడు. ఉద్యోగం వస్తుందన్న ఆశతో అధిక వడ్డీకి నగదు అప్పుగా తీసుకొని చైతన్య కుమార్‌కు ఇచ్చానని తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

కట్నం వేధింపులపై ఫిర్యాదు

అదనపు కట్నం కోసం తన భర్త, కాకుమానుకు చెందిన అత్త వేధింపులకు పాల్పడుతున్నారంటూ ఏనుగుల బజారుకు చెందిన రత్నకుమారి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. నరసరావుపేటలోని కరెంట్ ఆఫీస్ లో స్వీపర్‌గా పనిచేస్తున్న తన భర్త సుధాకర్ నిత్యం మద్యం సేవించి కొడుతున్నాడని, అతని తల్లి కూడా అతనికి వత్తాసు పలుకుతుందని దీనిపై రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా తన భర్తను మందలించారని అయినప్పటికీ అతనిలో మార్పు రాలేదని సమస్యను పరిష్కరించాలని ఎస్పికి ఫిర్యాదు చేశారు.

బంధువు అని ఫోన్ ఇస్తే నగదు కాజేశాడు

అనారోగ్యంతో ఉంది కూతురి క్షేమ సమాచారం కనుక్కోమని దగ్గర బంధువు నక్కా శివారెడ్డికి ఫోన్ ఇవ్వగా ఫోన్ పే ద్వారా నగదు ట్రాన్స్‌ఫర్ చేశాడని వినుకొండ మండలం విఠంరాజుపల్లి గ్రామానికి చెందిన రొడ్డా విజయలక్ష్మి స్పందనలో ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఫోన్ ద్వారా త్రిపురాంతానికి చెందిన తన బంధువు గోగిరెడ్డి అంజిరెడ్డికి రూ. 1 లక్ష, తన స్నేహితుడు సూరి నాగేంద్రప్రసాద్ కు రూ.50 వేలు ట్రాన్స్‌ఫర్ చేశాడని, అడిగితే బెదిరిస్తున్నాడని ప్రస్తుతం తాను క్యాన్సర్‌తో బాధపడుతున్నానని చికిత్సకు నగదు అవసరమని న్యాయం చేయాలనివ విజయలక్ష్మి వేడుకున్నారు.

జిఎంసి స్పందనకు 39 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక సమస్యలపై స్పందనలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ చాంబర్‌లో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ తొలుత గతవారం స్పందన ఫిర్యాదులు, స్పందన పోర్టల్, ఈ.ఆర్.పి., వాట్స్ అప్, కాల్ సెంటర్ల ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంపై అదిఅధికారులతో సమీక్షించారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పట్టణ ప్రణాళిక విభాగం 13, ఇంజినీరింగ్ విభాగం 12, ప్రజారోగ్య విభాగం 7, రెవెన్యూ విభాగం 5, ఉపా సెల్ 2, మొత్తం 39 ఫిర్యాదులు అందాయి.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శివనారయణశర్మ, అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్.ఈ. భాస్కర్, సిటి ప్లానర్ మూర్తి, సిఎంఒహెచ్ డాక్టర్ విజయ లక్ష్మి, ఎంహెచ్ఒ డాక్టర్ భాను ప్రకాష్ పాల్గొన్నారు.


కమిషనర్‌కు అర్జీ ఇస్తున్న నాయకులు

ప్రగతి నగర్‌కు నీటి సమస్యను పరిష్కరించాలి

మహాత్మా గాంధీ ఇన్నర్ రింగు రోడ్డులోని ప్రగతి నగర్‌కు ప్రతి రోజూ ట్రాక్టర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయాలని కాలనీ వాసులు నగర కమిషనర్‌కు స్పందనలో అర్జీ అందచేశారు. కాలనీలో ఎక్కువ మంది కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని,సకాలంలో రాకపోవటం వల్ల, నీరు లేక ఇబ్బంది పడుతున్నారని కమిషనర్‌కు తెలిపారు. గతంలో రోజుమార్చి రోజు ట్యాంకర్ వచ్చేదని, ప్రస్తుతం దాదాపు నెల రోజుల నుండి ఐదు రోజులకోసారి వస్తుందన్నారు. సంబంధిత అధికారిని అడిగితే పొంతన లేని సమాధానం చెబుతున్నారన్నారు. కావున నీటి సమస్యలను పరిష్కరించాలని అలాగే 70 శాతం ఇళ్లకు ఇంటి పన్నులు వేశారని, మిగిలిన ఇళ్లకూ పన్నులు వేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో కాలనీ నాయకులు జి.బాబు, ఎస్.కె. మస్తాన్‌వలి, ఎస్.కె.ఫాతిమా, పి.దావీదు, ఎన్.రాజకుమారి, సత్యనారాయణ తదితరులున్నారు.